జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 28 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 81 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 29:13:24 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 28:09:21 వరకు కరణంతైతిల - 16:49:06 వరకు, గర - 29:13:24 వరకు పక్షంశుక్ల యోగంవజ్ర - 27:14:28 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ,మే27(ప్రజాజ్యోతి): అసోం అసెంబ్లీ బుధవారం 'ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లు'ను ఆమోదించింది. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలన కోసం పంపాలని విపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. మతంతో

మిగతా1 2లో..

### రెవెన్యూ శాఖలో పలువురు బదిలీ

**పలు జిల్లాల్లో తహసిల్దార్లను బదిలీ చేస్తూ ఆదేశాలు**

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రభుత్వం పలువురు అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న 12 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులకు తక్షణమే

మిగతా 2లో..

## కర్నాటకలో మారుతున్న సమీకరణాలు

- సిద్దరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన
- నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం
- 30న డీకే శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం
- సిద్దరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం



న్యూఢిల్లీ,మే27(ప్రజాజ్యోతి): కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో

**కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు.**



# చర్చకు సిద్ధమా?

- తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధం
- చర్చకు మహారాష్ట్ర సమయం ఇవ్వాలి
- గతంలో 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు సమ్మతి
- వాటితో తెలంగాణ నీటి అవసరాలు తీరవు
- ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా నీళ్లు
- మహారాష్ట్రలో ముంపు ప్రభావం ఉండదు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- మహారాష్ట్ర సీఎంకు రేవంత్‌రెడ్డి లేఖ

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయమివ్వాలని, అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని రేవంత్ కోరారు. తుమ్మిడిహట్టి ఎత్తుపై మహారాష్ట్రతో చర్చించాల్సిన అవసరం ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి గతంలో 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ వల్ల ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని తెలిపారు.

మిగతా 2లో..

## గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ

- అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ అమలు చేయండి
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెల్లడి
- కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు వినతి

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంగా అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ సజావుగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని కీలక అంశాలను కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించి సాధ్యమైనంత తొందరగా ఒప్పందాన్ని కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధులను సత్వరం విడుదల చేయడంపై వంటి అంశాలను ముఖ్యమంత్రి చర్చించారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో చర్చించారు. మండలం నుండి గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ వ్యవస్థలను డిజిటల్ భారత్ నిధి కి బదిలీ చేయడంపై స్పష్టమైన విధానం ఉండాలని కేంద్ర మంత్రిని కోరారు. వీటిపై సింధియా సానుకూలంగా స్పందించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా

మిగతా 2లో..

## ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

**రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి**

**పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



న్యూఢిల్లీ,మే27(ప్రజాజ్యోతి): తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో

మిగతా 12లో..

### రణరంగంగా మారిన గాంధీభవన్

**మంత్రుల సమక్షంలోనే నేతల బాహాబాహీ**

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి,

మిగతా 12లో..



**తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు బీభత్సాన్ని సృష్టించాయి. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న, ధాన్యం తడిసి నీటిపాలయ్యింది. కన్న బిడ్డలా కాపాడుకున్న పంట అమ్మకం కోసం నిరీక్షిస్తున్న రైతుకు చివరాఖరికి కన్నీరే మిగిలింది.**

# అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది.

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు
- ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడి
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్


హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మోస్తరు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఆ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో

మిగతా 2లో..

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

- పంటల కొనుగోలు లేక దీనావస్థ
- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్



మిగతా 12లో..

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి
- కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి

మిగతా 12లో..



మిగతా 2లో..

# సంపాదకీయం

## అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సవాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాల్లో తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికల ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సీఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్నుకు తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. ఇకపోతే అక్రమ వలసలకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమాధ్యా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ (ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి? వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి? ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా?' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించడం, తొలగించడం, బహిష్కరించడం నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

## రెవెన్యూ శాఖలో పలువురు బదిలీ

మొదటిపేజీ తరువాయి..

అమల్లోకి వచ్చేలా డిస్టిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా కొత్త పోస్టింగులను కేటాయించారు. ఈ బదిలీలకు సంబంధించిన పూర్తి నివేదికను, అధికారులు విధుల్లో చేరిన వివరాలను ప్రభుత్వానికి తక్షణమే సమర్పించాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ తో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన వారిలో నిర్మల్ తహశీల్దార్ మోతీరామ్ ఎ. ను మంచిర్యాల డీఆర్ఓగా, కరీంనగర్‌కు చెందిన బి. రాజేశ్వరిని పెద్దపల్లి డీఆర్ఓగా, పెద్దపల్లికి చెందిన కె.వై. ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్ఓగా నియమించారు. అలాగే వనపర్తి నుంచి ఆర్. పాండును నాగర్‌కర్నూల్ డీఆర్ఓగా, ఖమ్మం నుంచి వి. రవికుమార్‌ను ములుగు డీఆర్ఓగా, మేడ్చల్-మల్కాజిగిరి నుంచి జె. స్వామిని కరీంనగర్ డీఆర్ఓగా, నాగర్‌కర్నూల్ నుంచి ఎ. పాండును కామారెడ్డి డీఆర్ఓగా బదిలీ చేశారు. వీరితో పాటు జనగామ తహశీల్దార్ సిహెచ్. శ్రీకాంత్‌ను మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా నియమించగా, ఎం. సుదర్శన్ రెడ్డి (సూర్యాపేట) ను సిద్దిపేట ఎస్డీసీగా, ఎం. రమాదేవి (ఖమ్మం) ను నల్గొండ ఎస్డీసీగా, జి. కుమారస్వామి (పెద్దపల్లి) ను సిరిసిల్ల ఎస్డీసీగా , ఎన్. వెంకట్ రెడ్డి (కరీంనగర్) ను కరీంనగర్ ఎస్డీసీ (ఎల్ఏ) గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# స్థావరాలకు చేరుకున్న నకిలీ విత్తనాలు

### ఏటా తీవ్రంగా నష్టపోతున్న రైతులు.. గ్రామాలే లక్ష్యంగా వ్యాపారం



ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి): అదిలాబాద్ జిల్లాలో నకిలీ విత్త నాలు పెద్ద మొత్తంలో స్థావరాలకు చేరుకున్నాయి. అధికారుల నిర్లక్ష్యం అసమర్థ త వల్ల వ్యాపారులు విచ్చల విడిగా ఈ నకిలీ విత్తనాలతో దండు కుంటున్నారు. రైతుల ను దగా చేస్తూ పెద్ద మొత్తం లో దోచుకుంటున్నారు. గత కొంతకాలం నుంచి జిల్లా లోని మారుమూల గ్రామీణ ప్రాం తాలే లక్ష్యంగా నకిలీ విత్తనా ల వ్యాపారం జోరుగా సాగు తోంది. అనేక మంది వ్యాపా రులు గుట్టుచప్పుడు కాకుం డా పెద్ద మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ లు ఏర్పాటు చేసుకొని సీజన్ ప్రారం భం కాగానే మెల్లి మెల్లిగా వెలి కి తీస్తున్నారు. వ్యాపారులు ఒక పథకం ప్రకారం ఈ నకిలీ విత్తనాలను విక్రయిస్తు న్నా రు. ముందుగానే ఈ విత్త నా లు ఎలా విక్రయించాలో నిర్ణ యించుకుని, ఒక ప్లాన్ ప్రకా రం ముందుకు పోతూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఖ రీఫ్ సీజన్ ప్రారంభం కాగానే వర్షాలు కురిసిన వెంటనే రైతు లు విత్తనాలు విత్తనం లో బి జీగా ఉంటారు. దీనిని ఆసరా గా చేసుకుని వ్యాపారులు ఇ దే పనిలో పనిగా రైతులకు న కిలీ విత్తనాలను అంటగడు తారు. అవకాశం కోసం వేచి చూసి వ్యాపారులు వర్షాలు ప్రారంభం కాగానే నకిలీ విత్త నాలను రంగంలోకి దించు తా రు. అంతవరకు రహస్యం గా గ్రామీణ ప్రాంతాల్లో నిల్వ చేసు కొని ప్రతీ సంవత్సరం పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుపుతున్నారు. లక్షలాది రూపాయ లను సం పాదనే లక్ష్యంగా రైతులను నిలు వునా దోచుకుంటున్నా రు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇచ్చో డ, గుడిహత్నూర్, నేరడి గొం డ, బజార్ హత్నూర్, ఇంద్రవె ల్లి, బోథ్, ఉట్నూర్, జైనూర్, సిర్పూర్ (యు) లింగాపూర్, సిరికొండ, తది తర ఆదివాసి గిరిజనులు ఎక్కువగా నివ సించే ప్రాంతాలలో ఈ నకిలీ విత్తనాల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగుతోంది. ఈ నకిలీ విత్తనాలను అమా య క పేద రైతులకు అంట గడు తున్నారు. ఉద్దెర రూపంలో కొందరు వ్యాపారులు ఈ నకి లీ విత్తనాలను అంట గడు తుండగా మరికొందరు అసిలీ విత్తనాలు అంటూ, అతి త క్కువ ధరకు అంటూ, రైతుల ను భుకాయించి నమ్మించి న కిలీ విత్తనాలను అంటగడు తున్నారు. ఏజెన్సీ మండలాల లోని అనేక మారుమూల గ్రా మీణ ప్రాంతాల లో ఈ నకిలీ విత్తనాల వ్యాపారం బహి రం గం గా జరుగుతుంటుంది. ఖరీ ఫ్ సీజన్ ప్రారంభం అయిందం టే అనేకమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. దీనిని ఆసరాగా చే సుకుని వ్యాపారస్తులు నకిలీ విత్తనాలను అంటగడుతున్నా రు. అతి తక్కువ ధరకు అం టూ, పంట దిగుబడి వచ్చిన తర్వాత డబ్బులు ఇవ్వండి అంటూ, కి స్తుల రూపంలో, వాయిదా పద్ధతి లో, ఎలాంటి వడ్డీ లేకుండా ఇవ్వాలని అం టూ ఇలా అనేక రకాలుగా రై తులను మభ్యపెట్టి నమ్మించి నకిలీ విత్తనాల ను అంటగడు తున్నారు. విచ్చలవిడిగా సా గుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారం ను అధికారులు, పోలీసులు అంతగా పట్టించు కున్న దాఖలాలు కనిపించడం లేదు. ఫిర్యాదులు చేస్తే వెళ్తా మని అధికారులు, పోలీసు లు, దాటవేస్తున్నారు తప్ప ప్ర త్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ నకిలీ విత్తనాల గుట్టురట్టును విప్పలేక పోతున్నారు. ఈ న కిలీ విత్తనాల వ్యాపారంపై అధికార యంత్రాంగం, పోలీ సులు పట్టించు కోలేకపోవడం పట్ల పలు అనుమానాలు వ్య క్త మవుతున్నాయి. ముందు గానే వ్యాపారస్తులు, పోలీసు లు అధికారులతో మీలాకత్ అయ్యారనే ఆరోపణ లు గు ప్పుమంటున్నాయి. నకిలీ వి త్తనాలను చాకచక్యంగా వ్యా పారస్తులు విక్రయిస్తున్నట్లు తె లుస్తోంది. ఇటీవల పోలీసులు పలుప్రాంతాల్లో జరిపిన దా డులలో పెద్ద ఎత్తున ఈ నకిలీ విత్తనాలు పట్టబడిన విష యం తెలిసిందే. మేలు రకమై న విత్తనాల కంపెనీల ముసు గులో ఈ నకిలీ విత్తనాలను విక్రయి స్తున్నట్లు తెలుస్తోంది. మేలు రకమైన విత్తనాల ప్యా కెట్ల లో ఈ నకిలీ విత్తనాలు నింపి రైతులకు మేలు రకం విత్తనాలంటూ అంట గడుతు న్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి గిరిజనులు అనేక మంది షా వుకారుల, విత్తన దుకాణదా రులు పై ఆధారపడి పంటల ను సాగు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని అమాయ క గిరిజనులకు ఈ నకిలీ విత్త నాలను అంటగడు తున్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్ర భుత్వం అటవీ హక్కు పత్రా లు ఇవ్వడం వల్ల అదిలా బా ద్ జిల్లాలో సాగు విస్తీర్ణం ఘన నీయంగా పెరిగింది. ముఖ్యం గా ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయా, జొన్న, మొక్కజొన్న, వరి, కంది, పెసరి, మినుము, తదితర పంటల సాగు కు అధిక ప్రాధాన్యతను ఇస్తు న్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారం భం కాగానే రైతులు విత్తనాలు విత్తడంలో బిజీగా ఉంటారు. రైతుల ఆత్రుతను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తు లు గ్రా మీణ ప్రాంతాలలో పాగా వేసి బ్రోకర్లను, ఏజెంట్లను ఏర్పా టు చేసుకొని ఈ నకిలీ విత్తనా ల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగిస్తున్నారు. ఈ నకిలీ విత్తనాలతో వ్యాపారు లు ల క్షలాది రూపాయలు వెన కేసు కుంటున్నారు. రైతులను మా త్రం నిండు గా ముంచు తు న్నారు. ఈ ఏడాది సాగు విస్తీ ర్ణం పెరగడం వల్ల వ్యాపారు లు కూడా విచ్చలవిడిగా పెరి గి పోయారు. ప్రతి గ్రామంలో విత్తన వ్యాపారులు వెలిశారు. మండల కేంద్రాలలో అడు గడు గునా, రెట్టింపు షాపుల ను తెరిచి విత్తనాల వ్యాపారం సాగిస్తున్నారు.

తక్కువ కాలం లో ఎక్కువ సంపాదించే ల క్ష్యం తో వ్యాపారులు విచ్చల విడిగా దండుకుంటు న్నారు. ఈ విత్త నాల విక్రయం కేవలం ఈ రెండు మూడు నెలలు మా త్రమే సాగుతుంది. ఈ తక్కు వ వ్యవధిలోనే సంవత్సర ఖ ర్చులు రైతుల నుంచి తీయా లనే పట్టుదలతో నకిలీ విత్త నాలను విక్రయిస్తున్నారు. ఖరీ ఫ్ సీజన్ ప్రారంభం కాక ముం దు అధికారులు, పోలీసు లు హడలెత్తిస్తారు. నకిలీ విత్తనా లు విక్రయించ వద్దంటూ పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటా లు మ్రోగిస్తారు. కానీ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపా రులు నకిలీ విత్తనాలను రై తులకు అంటగడుతున్నా ప ట్టించుకున్న దాఖలాలు క నిపించడం లేదు. అధికారులు పోలీసులు పత్తా లేకుండా పో యారు. ఒక్క దుకాణమును కూడా తనిఖీ చేసిన దాఖలా లు లేవు. అంటే మొదట్లో హ డావుడి చేసిన అధికారులు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కని పింకావడం తో ఏమాత్రం ప ట్టించు కోక పోవడం తో పలు అనుమానాలు వ్యక్త మవు తున్నాయి. ఇకనై నా విచ్చల విడిగా సాగుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారం పై ప్రత్యేక నిఘా పెట్టి, కఠిన చర్యలు తీ సుకోవాలని రైతులు కోరుతు న్నారు.

## చర్చకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి..

ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లొస్తాయని, ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువేనని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. ఇటీవల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని పున:సమీక్షించింది. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణుల సూచనలతో అంచనాకు వచ్చింది. అందుకే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తుపై మరోసారి చర్చ అవసరమని ముఖ్యమంత్రి తన లేఖలో ప్రస్తావించారు. 148 మీటర్ల కంటే కొంత ఎక్కువ ఎఫ్ఆర్ఎల్‌ను పరిశీలించినా, మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని వివరించారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీటిని తెచ్చుకునే వీలుందని లేఖలో ప్రస్తావించారు.



## గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి..

సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నాణ్యమైన హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే తెలంగాణ దార్శనికతపై ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. తెలంగాణ ఆశిస్తున్న లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దాని ద్వారా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం, తద్వారా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా విస్తృతమైన హై-స్పీడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుకోవడానికి వీలుంటుంది. రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ విధానం వల్ల టీ-ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ ప్రతి గ్రామ పంచాయతీని అనుసంధానిస్తూ రింగ్ ఆర్కిటెక్చర్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించారు. రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఒక మార్గంలో నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడినా, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సేవలు నిరంతరం కొనసాగుతాయి. తద్వారా గ్రామీణ తెలంగాణకు అంతరాయం లేకుండా హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో, నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరిస్తారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద గ్రామాలను అనుసంధానిస్తూనే, భవిష్యత్తు అవసరాలకు సరిపడే ఫైబర్ నెట్ వర్క్ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్రంలోని హై-స్పీడ్ నెట్‌వర్క్ అందుతున్న ఇతర ప్రాంతాలకు సమంగా సేవలు అందించవచ్చు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

సంబంధం లేకుండా పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి వ్యక్తిగత విషయాలపై అందరికీ ఒకే రకమైన చట్టాలను తీసుకురావాలనే లక్ష్యంతో అసోం ప్రభుత్వం సోమవారం ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా బహుభార్యత్వాన్ని నిషేధించాలని, సహజీవనం రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ బిల్లు అసోంలో నివసించే ఏ షెడ్యూల్ తెగలకు (ఎస్టీ)లకు వర్తించదు. యూసీసీ ప్రకారం, ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లి చేసుకుంటే ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తారు. సహజీవనం చేసే జంటలు తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే 3 నెలల జైలు శిక్ష విధిస్తారు. ఈ బిల్లు ఆమోదం పొందడానికి కొద్ది సేపటి ముందు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 1925లోనే పౌర ఉమ్మడి స్మృతిని మొదటిసారిగా సమర్థించింది కాంగ్రెస్

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

మొదటిపేజీ తరువాయి..

ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. జనగామ, మహబూబ్‌నగర్, మేడ్చల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు, మూడు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని నెలలుగా ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. మరోవైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**ప్రకటన**

**వ్యవసాయ పట్టా పాసుబుక్ పోయినది**

తేది: 22-05-2026 (శుక్రవారం) రోజున అబ్బాడి సురేందర్ రెడ్డి s/o మల్లారెడ్డి గ్రా॥వెల్లంపల్లి, మం॥పరకాల, జి॥హనుమకొండ గ్రామానికి చెందిన వ్యక్తిగత పని నిమిత్తం పరకాలకు ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో వ్యవసాయానికి సంబంధించిన భూమి సర్వే నంబర్ **T22100151061/60191** గల పట్టా పాస్ బుక్ పోయినది కాబట్టి దయచేసి ఆమార్గంలో వెళ్ళే పాదచారులకు, వాహన దారులకు దొరికినచో తిరిగి ఇవ్వగలరని విజ్ఞప్తి ఎవరికైనా దొరికినచో సెల్: **9666859348** కు సమాచారం ఇవ్వగలరు.

## అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబానగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక కొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు**
**(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)**

**నోటీసు**

**Lr.No. 745/TGSEC-L/2026** **Dt: 25.05.2026**

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి **ప్రజాసైన్యం పార్టీ** అధ్యక్షులు అయిన **శ్రీ వడ్డి శ్రీనివాస్‌రెడ్డి** గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో **(1) శ్రీ వడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అధ్యక్షులు (2) శ్రీ వడ్డి సాయికృష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి (3) శ్రీమతి వడ్డి మంజులరెడ్డి** గారు కోశాధికారి ప్రధాన కార్యవర్గ సభ్యులు మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము, ప్రజాసైన్యం పార్టీ, ఫ్లాట్ నం. సి2, 2వ అంతస్తు, సుఖ్‌మణి అపార్ట్‌మెంట్స్, పి & టి కాలనీ, లక్డీకపూల్, హైదరాబాద్ తెలంగాణ -500004. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, డిటిసిపి భవనము, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిమేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రజాసైన్యం పార్టీను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

**సం/- జి. లింగ్యా నాయక్**
**సెక్రెటరీ**

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్**



**నేరడిగొండ, మే 27 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామానికి చెందిన మల్లెపూల భూమేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన ఆసుపత్రి పత్రాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ పర్యవేక్షణలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ. 45,500 మంజూరు చేస్తూ చెక్కును విడుదల చేసింది.

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆదేశాల ప్రకారం.. కుమారి పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ నాయకులు దుర్కి మురళి గౌడ్, డైరెక్టర్ రామోజీ నారాయణ ల చేతుల మీదుగా లబ్ధిదారుడు భూమేష్ గౌడ్ భార్య మల్లెపూల గంగామణికి రూ. 45,500 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు.. తమ ఆసుపత్రి బిల్లులను తీసుకువచ్చి సంప్రదిస్తే సీఎం రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేయించి తగిన సాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఆసుపత్రి ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడం పట్ల భూమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్ర విట్టల్, ఆరెపల్లి చిలకయ్య , సార్ల లస్మన్న గ్రామస్థులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది-ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**- జన్నారంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే**





**జన్నారం, మే 27 (ప్రజాజ్యోతి) :** తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నిర్మల్ డిసిసి అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రైతులకు హామీ ఇచ్చారు. జన్నారం మండలం కేంద్రంతో పాటు మండల పనులలోని పలు గ్రామాలలో మంగళవారం మధ్యాహ్నం భారీ ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షానికి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని బుధవారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని రైతులకు సూచించారు. రైతులు కోరిన విధంగానే గిట్టుబాటు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అవసరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని, పై అధికారులతో మాట్లాడి ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గాలి బీభత్సానికి ఇంటి పైకప్పులు తొలగిపోయి నష్టపోయిన వారిని పరామర్శించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యవసర వస్తువుల కొరకు ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం భారీ ఈదురు గాలులకు, వర్షాలకు ధ్వంసమైన పొనకల్ గ్రామ సమీపంలోని ఎస్.కే ఫంక్షణాలను పరిశీలించి యజమాని బాశారత్ ను పరామర్శించారు.ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్కయ్య ఎంపీడీవో ఉమర్ షారీఫ్ మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నందు నాయక్ మాణిక్యం జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ టౌన్ అధ్యక్షుడు మంద రాజేష్ ,నాయకులు ముత్యం సతీష్, జక్కు భూమేష్,ఎం.డి రియజోద్దీన్,అజ్మత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల కొనుగోలు కేంద్రంను సందర్శించిన మంత్రి వివేక్

**- బాల్క సుమన్ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు**



**జైపూర్, మే 27:ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని టేకుమట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం సందర్శించారు.కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.ఈసారి పంట దిగుబడి అధికంగా వచ్చిందని గత సీజన్‌లో లక్షా పది వేల టన్నుల కొనుగోళ్లు జరగగా ఈసారి లక్షా డెబ్బై వేల టన్నుల వరకు కొనుగోలు చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.జూన్ 6 వరకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.హమాలీల కొరత, లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల కొంత ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. పెద్దపల్లిలో మూడు గోదాములను సిద్ధంగా ఉంచామని, అదనపు లారీలు కోసం సింగరేణి సంస్థ సహకారం కోరామని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు కావాలనే ధర్నాలు నిర్వహిస్తున్నారని మంత్రి ఆరోపించారు.రైతులకు భరోసా కల్పించాల్సిన సమయంలో కార్యకర్తలను రెచ్చగొట్టి ఆందోళనలు చేపడుతున్నారని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందలాది లారీలు నిలిచిపోయేవని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు.ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గత ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు చేశానని బాల్క సుమన్ చెప్పాడని ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.సింగరేణికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

# లారీలు రాక.. జొన్నలు పోక..!

**- గోదాముల్లో స్థలం లేక నిలిచిపోయిన రవాణా**

**- వర్షం వస్తే మా పరిస్థితి ఏంటని రైతుల ఆందోళన**





**నేరడిగొండ మే 27 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంలో రవాణా సమస్య జఠిలంగా మారింది. కొనుగోలు కేంద్రానికి గన్నీ బ్యాగులు సకాలంలో అందినప్పటికీ, లారీలు రాకపోవడంతో కాంటా అయిన జొన్న బస్తాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కేంద్రంలో ఇప్పటివరకు 14,000 బ్యాగుల జొన్నలను కాంటా (తూకం) వేశారు. అయితే, మరో 15,000 క్వింటాళ్ల వరకు జొన్నలు కొనుగోలు కేంద్రంలోనే నిల్వ ఉన్నాయి. వర్షాకాలం సమీపిస్తుండటంతో, ఎప్పుడు వర్షం పడి పంట తడిసిపోతుందోనని రైతులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తూకం వేసిన జొన్నలను వెంటనే లారీలు తెప్పించి గోదాములకు తరలించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు. రోజూ లారీల కోసం ఎదురుచూస్తూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోంది. దీనివల్ల వానాకాలం సీజన్‌కు సంబంధించిన వ్యవసాయ పనులకు కూడా వెళ్లలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమస్యను పరిష్కరిస్తాం: సీఈఓ రామోజీ ప్రవీణ్**

ఈ సమస్యపై 'పీఏసీఎస్' సీఈఓ రామోజీ ప్రవీణ్‌ను వివరణ కోరగా.. గోదాముల్లో సరిపడా స్థలం ఖాళీ లేకపోవడం వల్లే లారీలు సకాలంలో రావడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. పై అధికారులు స్పందించి గోదాముల సమస్యను త్వరలోనే సర్దుబాటు చేస్తామని తెలిపారని, రైతుల ఇబ్బందులను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. మరో రెండు, మూడు రోజుల్లో నిల్వ ఉన్న జొన్నలన్నింటినీ లారీల ద్వారా గోదాములకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# స్థావరాలకు చేరుకున్న నకిలీ విత్తనాలు

**- ఏటా తీవ్రంగా నష్టపోతున్న రైతులు - గ్రామాలే లక్ష్యంగా వ్యాపారం**

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లాలో నకిలీ విత్త నాలు పెద్ద మొత్తంలో స్థావరాలకు చేరుకున్నాయి. అధికారుల నిర్లక్ష్యం అసమర్థ త వల్ల వ్యాపారులు విచ్చల విడిగా ఈ నకిలీ విత్తనాల తో దండు కుంటున్నారు. రైతుల ను దగా చేస్తూ పెద్ద మొత్తం లో దోచుకుంటున్నారు. గత కొంతకాలం నుంచి జిల్లా లోని మారుమూల గ్రామీణ ప్రాం తాలే లక్ష్యంగా నకిలీ విత్తనా ల వ్యాపారం జోరుగా సాగు తోంది. అనేక మంది వ్యాపా రులు గుట్టుచప్పుడు కాకుం డా పెద్ద మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ లు ఏ ర్పాటు చేసుకొని సీజన్ ప్రారం భం కాగానే మెల్లి మెల్లిగా వెలి కి తీస్తున్నారు. వ్యాపారులు ఒక పథకం ప్రకారం ఈ నకిలీ విత్తనాలను విక్రయిస్తు న్నా రు. ముందుగానే ఈ విత్త నా లు ఎలా విక్రయించాలో నిర్ణ యించుకుని, ఒక ప్లాన్ ప్రకా రం ముందుకు పోతూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఖ రీఫ్ సీజన్ ప్రారంభం కాగానే వర్షాలు కురిసిన వెంటనే రైతు లు విత్తనాలు విత్తనం లో బి జీగా ఉంటారు. దీనిని ఆసరా గా చేసుకుని వ్యాపారులు ఇ దే పనిలో పనిగా రైతులకు న కిలీ విత్తనాలను అంటగడు తారు. అవకాశం కోసం వేచి చూసి వ్యాపారులు వర్షాలు ప్రారంభం కాగానే నకిలీ విత్త నాలను రంగంలోకి దించు తా రు. అంతవరకు రహస్యం గా గ్రామీణ ప్రాంతాల్లో నిల్వ చేసు కొని ప్రతీ సంవత్సరం పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుపుతున్నారు. లక్షలాది రూపాయ లను సం పాదనే లక్ష్యంగా రైతులను నిలు వునా దోచుకుంటున్నా రు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇచ్చోడ, గుడిహత్నూర్, నేరడి గొం డ, బజార్ హత్నూర్, ఇంద్రవె ల్లి, బోథ్, ఉట్నూర్, జైనూర్, సిర్పూర్ (యు) లింగాపూర్, సిరికొండ, తది తర ఆదివాసి గిరిజనులు ఎక్కువగా నివ సించే ప్రాంతాలలో ఈ నకిలీ విత్తనాల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగుతోంది. ఈ నకిలీ విత్తనాలను అమా యక పేద రైతులకు అంట గడు తున్నారు. ఉద్దెర రూపంలో కొందరు వ్యాపారులు ఈ నకి లీ విత్తనాలను అంట గడు తుండగా మరికొందరు అసిలీ విత్తనాలు అంటూ, అతి త క్కువ ధరకు అంటూ, రైతుల ను భుకాయించి నమ్మించి న కిలీ విత్తనాలను అంటగడు తున్నారు. ఏజెన్సీ మండలాల లోని అనేక మారుమూల గ్రా మీణ ప్రాంతాల లో ఈ నకిలీ విత్తనాల వ్యాపారం బహి రం గం గా జరుగుతుంటుంది. ఖరీ ఫ్ సీజన్ ప్రారంభం అయిందం టే అనేకమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. దీనిని ఆసరాగా చే సుకుని వ్యాపారస్తులు నకిలీ విత్తనాలను అంటగడుతున్నా రు. అతి తక్కువ ధరకు అం టూ, పంట దిగుబడి వచ్చిన తర్వాత డబ్బులు ఇవ్వండి అంటూ, కి స్తుల రూపంలో, వాయిదా పద్ధతి లో, ఎలాంటి వడ్డీ లేకుండా ఇవ్వాలని అం టూ ఇలా అనేక రకాలుగా రై తులను మభ్యపెట్టి నమ్మించి నకిలీ విత్తనాల ను అంటగడు తున్నారు. విచ్చలవిడిగా సా గుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారం ను అధికారులు, పోలీసులు అంతగా పట్టించు కున్న దాఖలాలు కనిపించడం లేదు. ఫిర్యాదులు చేస్తే వెళ్తా మని అధికారులు, పోలీసు లు, దాటవేస్తున్నారు తప్ప ప్ర త్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ నకిలీ విత్తనాల గుట్టురట్టును విప్పలేక పోతున్నారు. ఈ న కిలీ విత్తనాల వ్యాపారంపై అధికార యంత్రాంగం, పోలీ సులు పట్టించు కోలేకపోవడం పట్ల పలు అనుమానాలు వ్య క్త మవుతున్నాయి. ముందు గానే వ్యాపారస్తులు, పోలీసు లు అధికారులతో మీలాకత్ అయ్యారనే ఆరోపణ లు గు ప్పుమంటున్నాయి. నకిలీ వి త్తనాలను చాకచక్యంగా వ్యా పారస్తులు విక్రయిస్తున్నట్లు తె లుస్తోంది. ఇటీవల పోలీసులు పలుప్రాంతాల్లో జరిపిన దా డులలో పెద్ద







ఎత్తున ఈ నకిలీ విత్తనాలు పట్టబడిన విష యం తెలిసిందే. మేలు రకమైన విత్తనాల కంపెనీల ముసు గులో ఈ నకిలీ విత్తనాలను విక్రయి స్తున్నట్లు తెలుస్తోంది. మేలు రకమైన విత్తనాల ప్యా కెట్ల లో ఈ నకిలీ విత్తనాలు నింపి రైతు లకు మేలు రకం విత్తనాలంటూ అంట గడుతు న్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి గిరిజనులు అనేక మంది షా వుకారుల, విత్తన దుకాణదా రులు పై ఆధారపడి పంటల ను సాగు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని అమాయ క గిరిజనులకు ఈ నకిలీ విత్త నాలను అంటగడు తున్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్ర భుత్వం అటవీ హక్కు పత్రా లు ఇవ్వడం వల్ల అదిలా బా ద్ జిల్లాలో సాగు విస్తీర్ణం ఘన నీయంగా పెరిగింది. ముఖ్యం గా ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయా, జొన్న, మొక్కజొన్న, వరి, కంది, పెసరి, మినుము, తదితర పంటల సాగు కు అధిక ప్రాధాన్యతను ఇస్తు న్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారం భం కాగానే రైతులు విత్తనాలు విత్తడంలో బిజీగా ఉంటారు. రైతుల ఆత్రుతను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తు లు గ్రా మీణ ప్రాంతాలలో పాగా వేసి బ్రోకర్లను, ఏజెంట్లను ఏర్పా టు చేసుకొని ఈ నకిలీ విత్తనా ల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగిస్తున్నారు. ఈ నకిలీ విత్తనాలతో వ్యాపారు లు ల క్షలాది రూపాయలు వెన కేసు కుంటున్నారు. రైతులను మా త్రం నిండు గా ముంచు తు న్నారు. ఈ ఏడాది సాగు విస్తీ ర్ణం పెరగడం వల్ల వ్యాపారు లు కూడా విచ్చలవిడిగా పెరి గి పోయారు. ప్రతి గ్రామంలో విత్తన వ్యాపారులు వెలిశారు. మండల కేంద్రాలలో అడు గడు గునా, రెట్టింపు షాపుల ను తెరిచి విత్తనాల వ్యాపారం సాగిస్తున్నారు.

తక్కువ కాలం లో ఎక్కువ సంపాదించే ల క్ష్యం తో వ్యాపారులు విచ్చల విడిగా దండుకుంటున్నారు. ఈ విత్త నాల విక్రయం కేవలం ఈ రెండు మూడు నెలలు మా త్రమే సాగుతుంది. ఈ తక్కు వ వ్యవధిలోనే సంవత్సర ఖ ర్చులు రైతుల నుంచి తీయా లనే పట్టుదలతో నకిలీ విత్త నాలను విక్రయిస్తున్నారు. ఖరీ ఫ్ సీజన్ ప్రారంభం కాక ముం దు అధికారులు, పోలీసు లు హడలెత్తిస్తారు. నకిలీ విత్తనా లు విక్రయించవద్దంటూ పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటా లు మ్రోగిస్తారు. కానీ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపా రులు నకిలీ విత్తనాలను రై తులకు అంటగడుతున్నా ప ట్టించుకున్న దాఖలాలు క నిపించడం లేదు. అధికారులు పోలీసులు పత్తా లేకుండా పో యారు. ఒక్క దుకాణమును కూడా తనిఖీ చేసిన దాఖలా లు లేవు. అంటే మొదట్లో హ డావుడి చేసిన అధికారులు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కని పింకావడం తో ఏమాత్రం ప ట్టించు కోక పోవడం తో పలు అనుమానాలు వ్యక్త మవు తున్నాయి. ఇకనై నా విచ్చల విడిగా సాగుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారం పై ప్రత్యేక నిఘా పెట్టి, కఠిన చర్యలు తీ సుకోవాలని రైతులు కోరుతు న్నారు.

## పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత**

**- మంచిర్యాలలో ప్రపంచ పొగాకు నిషేధ దినోత్సవం వారోత్సవాలు ప్రారంభం**

**- పొగాకు రహిత సమాజ నిర్మాణానికి అవగాహన కార్యక్రమాలు**





**మంచిర్యాల, 27, మే (ప్రజ జ్యోతి) :** పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత తెలిపారు. ప్రపంచ పొగాకు నిషేధ దినోత్సవం–2026 సందర్భంగా జిల్లాలో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు వారాంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయంలో పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లను విడుదల చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "యువతను పొగాకు పరిశ్రమ ప్రభావం నుంచి రక్షించండి" అనే థీమ్‌తో జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యమన్నారు. సీఓటీపీఏ చట్టం--2003 అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్ ప్రాంతాలు, హోటళ్లు, దుకాణాలు మరియు విద్యాసంస్థల వద్ద తనిఖీలు నిర్వహించి చట్ట ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం, 18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తుల అమ్మకాల నిషేధం, విద్యాసంస్థల సమీపంలో అమ్మకాల నిషేధం వంటి నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు .అలాగే జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను "టొబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్"గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులు, యువతలో అవగాహన పెంపొందించేందుకు ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, పోస్టర్ ప్రదర్శనలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు .పొగాకు వ్యసన నివారణకు సంబంధించి టెలి-మనస్ హెల్ప్‌లైన్--14416 సేవలను ప్రజలకు పరిచయం చేస్తున్నామని, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా టొబాకో సెస్?షన్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. "పొగాకును విడిచిపెట్టండి -- ఆరోగ్యకరమైన జీవితం గడపండి", "పొగాకు రహిత సమాజం -- ఆరోగ్యకరమైన భవిష్యత్తు" అనే నినాదాలతో ప్రచారం కొనసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమాల అమలులో ఆరోగ్యశాఖతో పాటు పోలీస్, విద్యాశాఖ, మున్సిపల్, ఎక్సైజ్, కార్మిక, ఫుడ్ సేఫ్టీ, రవాణాశాఖలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ అనిల్, ఆర్ఎస్ పద్మ, సుమన్, హారిక, కాంతారావు, సురేందర్ మరియు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ లు పాల్గొన్నారు.

## వసతి గృహాల స్థలాలను పరిశీలించిన ఐటీడీఏ - పీవో



**నేరడిగొండ, మే 27 (ప్రజాజ్యోతి) :** ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పొచ్చర జలపాతాన్ని (వాటర్ ఫాల్స్) సందర్శించడానికి వచ్చే దూర ప్రాంతాల పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని ఆదిలాబాద్ జిల్లా ఐటీడీఏ పీవో మకరందన్ అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, బుధవారం నేరడిగొండ మండలంలోని తేజాపూర్ కాలనీలో వసతి గృహాల నిర్మాణానికి ప్రతిపాదించిన 11 స్థలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. పొచ్చర జలపాతాల సౌందర్యాన్ని వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు భారీగా వస్తుంటారని, వారి బస కోసం ఆధునిక వసతి గృహాలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్థలాల ఎంపికలో అన్ని అర్హతలను పరిశీలించి త్వరలోనే తదుపరి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎమ్మార్వో కలీం, ఆర్ఐ నాగోరావు, తేజాపూర్ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్, ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరం



**జన్నారం, మే 27 (ప్రజాజ్యోతి) :** పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రజలకు తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31ను పురస్కరించుకొని బుధవారం రోజున జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని, పొగాకు ఉత్పత్తులు గుట్కా, సిగరెట్ ,ఖైని, బీడీ, ఏ రూపంలో తీసుకున్న నోటి క్యాన్సర్ ,ఊపిరితిత్తుల క్యాన్సర్, టిబి మొదలగు వ్యాధులకు గురి అవుతారని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి,గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్, మాధవి, గ్రామసర్పంచ్ కవిత రాజన్న, ఉప సర్పంచ్ మామిడి రాజన్న ,కార్యదర్శి రమేష్, ఆశా కార్యకర్తలు లలిత ,విజయ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఐకెపి వివోఏల సమ్మె



**జన్నారం, మే 27 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం ముందు బుధవారం ఐకెపి వివోఏ లు సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా వివోఏ ల మండల అధ్యక్షురాలు దుంపల విజయ మాట్లాడుతూ వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూపాయలు 26000 ఇవ్వాలని, జీవో 58ను సవరించాలని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, హెచ్ఆర్ పాలసీ కల్పించాలని అంతే కాకుండా అర్హులైన వివోఏలను సీసీలుగా పదోన్నతి కల్పిస్తూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బాధావత్ రమేష్, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి స్వప్న, కార్యదర్శి చకినాల నాగేష్, కోశాధికారి మెంగని పద్మ మరియు మండల ఐకెపి వివోఏలు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నిర్వహణకు సమాయత్తం

**- దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు**



**మంచిర్యాల, 27, మే (ప్రజ జ్యోతి) :** 2027- గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతుందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలు, మ్యూజియంను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు రూ.1,000 కోట్ల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపీ పర్యటనలకు ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ దర్శనం అనంతరం హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనాలి

- ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీల నిర్లక్ష్యంతో రైతులకు నష్టం
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మే 27 (ప్రజాజ్యోతి):
వర్షాలకు తడిసి, మొలకెత్తిన ధాన్యాన్ని చూసి రైతుల పరిస్థితిపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పెద్దమందడి, ఘనపూర్ మండలాల్లోని పలు గ్రామాలలో ఐకేపీ, సింగిల్ విండో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తడిసిన ధాన్యం కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీగా





ధాన్యం ఉత్పత్తి అయినప్పటికీ ప్రభుత్వం కొనుగోళ్లలో పూర్తిగా విఫలమైందన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీల నిర్లక్ష్యం వల్ల రైతులు నెలల తరబడి ధాన్యం అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. సన్నాలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతాంగాన్ని మోసం చేశారని ఆరోపించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన నిరంజన్ రెడ్డి రైతుల సమస్యలను వివరించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. రైతు వేదికలను తాత్కాలిక గోదాములుగా వినియోగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల పేరుతో లారీలు ఇవ్వని ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు.. ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

- ధాన్యం తరలింపుకు వెంటనే వాహనాల ఏర్పాటు
- గోపాల్‌పేట, చిట్యాల కేంద్రాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

వనపర్తి ప్రతినిధి, మే 27 (ప్రజాజ్యోతి):
ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్య కొనుగోలు కేంద్రంతో పాటు వనపర్తిలోని



చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించి, వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం మరింత పాడవకుండా ఉండేందుకు వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా అవసరమైన వాహనాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి ఆలస్యం చేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రవాణా కాంట్రాక్టర్లు ధాన్యం తరలింపునకు సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించిన ఆయన, కొనుగోలు చేసిన వెంటనే ట్రక్ షీట్లను ఆన్‌లైన్‌లో త్వరితగతిన నమోదు చేయాలని తెలిపారు. రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు అధైర్యపడొద్దని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో మార్కెట్ కమిటీ అధికారులు, ఐకేపీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# బక్రీద్ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణాపై పోలీసుల ప్రత్యేక నిఘా

కోయిలకొండ ఎక్స్ రోడ్ చెక్‌పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు

మహబూబ్‌నగర్, మే 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
బక్రీద్ పండుగ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య కోయిలకొండ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశాలు ఉన్నందున వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు గోవుల అక్రమ రవాణా నివారణకు పోలీస్ శాఖ, పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ చెక్‌పోస్ట్ వద్ద పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు మరియు పోలీస్ శాఖ సిబ్బంది సంయుక్తంగా విధులు నిర్వహిస్తున్నారు.




# కాంగ్రెస్‌తోనే మహిళల అభివృద్ధి సాధ్యం

- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- సవాయిగూడెంలో రూ.4 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, మే 27 (ప్రజాజ్యోతి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో రూ.4 కోట్ల





వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వనపర్తి జిల్లాలో తొలిసారిగా వనపర్తి మండలం సవాయిగూడెం, ఆత్మకూరు మండలాలకు సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ పదవులు, డీజిల్ బంకుల నిర్వహణ, పాఠశాల యూనిఫాం కుట్టింపు, మధ్యాహ్న భోజన పథకం, క్యాంటీన్ల నిర్వహణ, మహిళల పేరిట రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెండేళ్లలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా అమలు చేశామని, మిగిలిన హామీలను త్వరలోనే నెరవేర్చనున్నట్లు తెలిపారు. మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టుబడి ఉందని, రానున్న కాలంలో కూడా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, డీఆర్డీఓ ఉమాదేవి, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం, గ్రామాల సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పరిపాలనపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి:ట్రైనీ కలెక్టర్లకు ఎస్పీ,అదనపు కలెక్టర్ల సూచనలు

గద్వాల మే 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లా పరిపాలనపై సమగ్ర అవగాహన కలిగి ఉండేందుకు అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.బుధవారం ట్రైనీ కలెక్టర్లు ఎత్తబోయిన సాయి శివాని (మహబూబ్‌నగర్),సచిన్ బసవరాజ్ గుత్తూరు (వికారాబాద్),నేలటూరు శ్రీకాంత్ రెడ్డి (నల్లగొండ),పోతరాజు హరిప్రసాద్ (కరీంనగర్),పరాసు కుమార్ (ఖమ్మం),సురేష్ పామూరి(నిజామాబాద్) జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ శ్రీనివాస రావు,అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా పరిపాలనపై ట్రైనీ కలెక్టర్లకు అవగాహన కల్పించారు.ఎస్పీ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ప్రసిద్ధి చెందినదని,అందువల్ల ఈ ప్రాంతం"సీడ్ క్యాపిటల్ ఆఫ్ తెలంగాణ"గా గుర్తింపు పొందిందన్నారు.జిల్లా ఆవిర్భావం తర్వాత అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు.అక్షరాస్యతలో గట్టు మండలం వెనుకబడిన నేపథ్యంలో ఆ ప్రాంత అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై



ఉందని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను ట్రైనీ కలెక్టర్లకు వివరించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు మోహన్ మాట్లాడుతూ,ట్రైనీ కలెక్టర్లు తమ జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తరచుగా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంటే సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చన్నారు.చట్టాలపై పట్టు సాధించి,ఒత్తిడులను సమన్వయంతో ఎదుర్కొంటూ పరిపాలన కొనసాగించాలని సూచించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రస్తుతం వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్లు నిర్వహిస్తున్నదని,కొనుగోలు కేంద్రాల పనితీరుపై వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమన్నారు.ప్రజలకు కనీస మౌలిక వసతులు శాతం వంద అందేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం ట్రైనీ కలెక్టర్లు జిల్లాలో నేరాల పరిస్థితి తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించగా,సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ఆర్డీవో శ్రీనివాసరావు,పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తరలింపు వేగవంతం

- అదనపు లారీలు, ట్రాక్టర్లతో తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు

మహబూబ్‌నగర్, మే 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 564 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలు

తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 556 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. మిగిలిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యం వద్ద భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వెంటనే తరలించడం సాధ్యంకాలేదని, నీటిని తొలగించిన అనంతరం ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

భూత్పూర్ మండలంలో ప్రత్యేక పర్యవేక్షణ

భూత్పూర్ మండలం షేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. శ్రీనివాసులు నిల్వ చేసిన వరి వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలనలు చేపట్టారు. హస్నాపూర్ పీపీసీని పరిశీలించిన



జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, రైతు వరిని పీపీసీ వద్ద కాకుండా సమీపంలోని లోతట్టు ప్రాంతంలో ఆరబెట్టినట్లు గుర్తించారు. భారీ వర్షాలతో అక్కడ సుమారు 150-200 వరి సంచులు నీటిలో తడిసిపోయినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో తాటికొండలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యంతో అధికారులు చర్చించి, ముందుగా వరిని అక్కడి నుంచి తరలించి, సక్రమంగా సంచుల్లో నింపి మిల్లుకు తీసుకురావాలని నిర్ణయించారు. రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు – చెల్లింపులు:

జిల్లాలో ఇప్పటివరకు 15,046 మంది రైతుల నుంచి 83,591 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో 81,681 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే వివిధ రైస్ మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే 11,267 మంది రైతులకు కనీస మద్దతు ధర (MSP) కింద సుమారు రూ.145 కోట్ల చెల్లింపులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు మరియు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# ధాన్యం బస్తాలను వెంటనే మిల్లలకు తరలించాలి

నారాయణపేట ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి)
జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధ్యానం బస్తాలను వెంటనే లారీల్లో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు, బుధవారం కలెక్టర్ మద్దూరు మండలం దమగ్నాపూర్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి కేంద్రంలోని ధ్యానం తడిసి పోయిందా అని ఆమె అక్కడి నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు బస్తాలలోని ధాన్యాన్ని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు కొన్ని బస్తాల చివరి భాగం తడిసి పోవడం గమనించిన ఆమె తడిసిన బస్తాలలోని ధాన్యాన్ని మళ్ళీ వేరే బస్తాలలోకి మార్చి లారీల్లో లోడ్ చేయించాలని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు ను సూచించారు. అక్కడి నుంచే కాంట్రాక్టర్ కు ఫోన్ లో మాట్లాడి మద్దూరు మండలం లో ఉన్న ఒక్కో కొనుగోలు కేంద్రాలనికి మూడు లారీలను తెప్పించి గురువారం సాయంత్రం వరకు కేంద్రంలో ఉన్న ధాన్యం బస్తాలను మిల్లలకు తరలించాలని తెలిపారు





# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ జానకి

- పండుగ సందర్భంగా శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని పిలుపు

మహబూబ్‌నగర్, మే 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి జిల్లా ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. ప్రజలంతా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ సోదరభావంతో పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు



తెలిపారు. ఈద్గాలు, మసీదులు మరియు ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించిన ఎస్పీ, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 లేదా డయల్-100ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ జానకి కోరారు.

# చదువుకునే విద్యార్థులతో చెలగాటమా

వ్యాపార వ్యవస్థగా మారిన విద్యా విధానం

నారాయణపేట ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి
ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానం ప్రారంభమైతున్న వేళ ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యల గురించి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేట్ పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువుకోలేక చెప్పుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో సౌకర్యాలతో శానిటైజంగాని




ఉపాధ్యాయుల కొరత గాని సమయానికి పుస్తకాలు అందించడం బట్టలు అందించడం చేసి మంచి విద్యను అందించేటట్లు ఈ యొక్క ప్రభుత్వం పెద్దపీట వేయాలని ఎందుకంటే ఈ యొక్క తెలంగాణ సీఎం వద్దని విద్యాశాఖ మంత్రి కూడా ఉంది కాబట్టి విద్యార్థులకు ఏ సమస్య రాకుండా చూసుకుంటాడని కోరుకుంటున్నాం అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో ఈరోజు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు భారంగా మారుతుంది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా నోట్ బుక్కులు బట్టలు ఇలా అనేక పేర్లతోన విద్యార్థుల డబ్బులను ఇష్టానుసారంగా తీసుకుంటున్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీటి అన్నిటిపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్న లేనియెడల ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆ యొక్క సమస్య పరిష్కారానికి ఎంత పెద్ద ఉద్యమమైన చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోరుకుంటున్నాను ఈ యొక్క ప్రెస్మీట్లో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ కళాశాల అధ్యక్షులు తరుణ్, అభి ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 104 ఆరోగ్య సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

-వైద్యాధికారి డాక్టర్.అజీమ్ కు వినతిపత్రం అందజేత

నాగర్ కర్నూల్ :మే 27 (ప్రజా జ్యోతి)
ఆరోగ్య శాఖలో 104 నిర్దిష్ట దిన ఆరోగ్య వైద్య సేవలు పథకం కింద పనిచేస్తున్న ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లకు గత 12 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఆరోగ్య సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదని,త్వరగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్.అజీమ్ కు ఆరోగ్య సిబ్బంది బుధవారం వినతిపత్రం అందజేశారు.పెరుగుతున్న ధరలకు అనుకూలంగా గత



12 నెలలగా కాలం నుండి వేతనాలు లేక 104 సిబ్బంది కుటుంబ పోషణ, తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని,ప్రభుత్వం స్పందించి 104 ఆరోగ్య సిబ్బంది వేతనాలు ఇచ్చి కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు.18 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉన్నామని,కరోనా సమయంలో 104 సిబ్బంది యొక్క సేవలను విశిష్టంగా వినియోగించామని కరోనా సమయంలో ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులకు మరియు ప్రస్తుతం రోగులకు విశేష సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట సేవలను కొనసాగిస్తున్నా సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం తీవ్రమైన ఆవేదనకు గురి చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు చెల్లించి తమ కుటుంబాలను ఆదుకోవాలని,4 నెలలుగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 104 ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం జిల్లా అధ్యక్షులు కే.రమేష్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,సభ్యులు వై.వినోద్ కుమార్,యాదగిరి,గోవర్ధన్,రాజశేఖర్, శ్రీనివాసులు,మహేందర్ నాథ్,సురేష్,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోహిరు గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం మే 27 ప్రజాజ్యోతి :** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల పరిధిలోని రోహిరు గ్రామానికి చెందిన డోంగిరి శివమణి ప్రమాదవశాత్తు క్రింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, రోహిరు గ్రామపంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్, శంకరాజు పల్లి సర్పంచ్ దేవుల పల్లి విజయ్ కుమార్. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగోర్ల పోచయ్యలు బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

అలాగే రోహిరు గ్రామపంచాయతీకి చెందిన సలమ్మ (65) పింఛన్ తీసుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా రోడ్డు దాటే సమయంలో వడదెబ్బ తగిలి మృతి చెందిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రోహిరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్, శంకరాజ్‌పల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, వార్డు సభ్యులు గజ్జల అంకుల్, జోడే నర్సయ్య, సోదరి శేఖర్, ఇనుగుల హరీష్, దెబ్బ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత నెహ్రూ సేవలు చిరస్మరణీయం

**– డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజాజ్యోతి) :** భారతదేశ తొలి ప్రధాని, నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనంలో బుధవారం ఘనంగా నివాళు లర్పించారు. డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, గ్రంథాలయ ఛైర్మన్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటీష్ పాలన అనంతరం అన్ని రంగాల్లో వెనుకబడిన భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దిన ఘనత జవహర్ లాల్ నెహ్రూదేనని కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణానికి నెహ్రూ పునాదులు వేసారని, నాగార్జునసాగర్ వంటి భారీ ప్రాజెక్టులు, బిహెచ్ఈఎల్, హాల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ఉక్కు కర్మాగారాల స్థాపన ద్వారా దేశ పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేశారని గుర్తుచేశారు. భారతదేశం నేడు ఐటీ, అంతరిక్ష రంగాల్లో ప్రపంచ స్థాయిలో ఎదగడానికి నెహ్రూ దూరదృష్టే కారణమని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారత ప్రజాస్వామ్యంపై ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, బలమైన పార్లమెంటరీ వ్యవస్థను నెలకొల్పి భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో అలీన విధానాన్ని అవలంబించి, ప్రపంచ శాంతి కోసం పంచశీల సూత్రాలను ప్రతిపాదించిన మహానేత నెహ్రూ అని కొనియాడారు. పిల్లల పట్ల ఆయనకున్న ప్రేమ కారణంగానే "చాచా నెహ్రూ"గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. నెహ్రూ గారు కేవలం కాంగ్రెస్ నాయకుడు మాత్రమే కాకుండా, భారతదేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా చాటిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. నేడు కొందరు చరిత్రను వక్రీకరించి నెహ్రూ గారి పేరును మసకబార్చే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ప్రజల గుండెల్లో ఆయన స్థానం చిరస్థాయిగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

**– ఊర చెరువు రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలి..**

**– జిల్లా కలెక్టర్ బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గోపాలపూర్ ఊర చెరువు వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఊర చెరువు డీసిల్టేషన్ టెండర్లు పూర్తైన నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలానికి ముందే చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 56వ డివిజన్‌లో గోపాలపూర్ ఊర చెరువు సమీపంలో "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమం కింద అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త రహితంగా, సుందరీకరణతో తీర్చిదిద్దిన ప్రాంతాల నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. 53వ డివిజన్ ఆదర్శ నగర్‌లో విండో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, బాలసముద్రంలోని వెహికిల్ షెడ్, సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను తనిఖీ చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం తగిన స్థాయిలో జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలసముద్రంలోని వర్మీ కంపోస్టింగ్ యూనిట్, విండో కంపోస్ట్, బయో కంపోస్ట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్, బయో కంపోస్ట్ యూనిట్లు వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయో మీథనైజేషన్ ప్లాంట్‌ను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీల్లో సీఎంఓహెచ్ డాక్టర్ రాజారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, డీఈ హర్ష వర్ధన్, సూపర్వైజర్ నరేందర్, ఎస్సై భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సాంప్రదాయాల పరిరక్షణకు సీతక్క అండ

- భక్తి కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకుల సహకారం
- ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సీతక్క ప్రోత్సాహం
- గ్రామ ప్రజల్లో ఆనందం
- అల్లంవారిఘనపురంలో బొడ్రాయి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- బొడ్రాయి ప్రతిష్టాపనకు మంత్రి సీతక్క 15,000 విరాళం

**ఏటూరునాగారం మే 27 ప్రజాజ్యోతి :** మండలంలోని అల్లంవారి ఘనపురం గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క రూ.15,000 నగదు విరాళాన్ని అందజేశారు. మంత్రి సీతక్క సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విరాళాన్ని గ్రామ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గ్రామ సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల పరిరక్షణకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న బొడ్రాయి మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, భక్తి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజలతో మమేకమవుతున్న మంత్రి సీతక్క సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ ప్రతి కార్యక్రమానికి మంత్రి సీతక్క అండగా నిలుస్తున్నారని తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన వంటి పవిత్ర కార్యక్రమానికి మంత్రి సీతక్క సహాయం అందించడం పట్ల ఆనందం వ్యక్తం



చేస్తూ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్పంచ్ పలక చిన్నన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, ఉపసర్పంచ్ అల్లంల సమ్మయ్య, పోలబోయిన గోపాల్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాల లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి



- ఓపీఎంఎస్ నమోదు, ట్రక్ షీట్లు, లోడింగ్, అన్లోడింగ్ పై ఆరా
- మిల్లుల వద్ద లారీలు ఆగకుండా తగు చర్యలు చేపట్టాలి
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి
- ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రఘునాథపల్లి, మే 27 (ప్రజాజ్యోతి) :** ధాన్యం బస్తాల లోడింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది, జఫర్ గూడెం గ్రామాల పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో కొనుగోళ్ల నిర్వహణ తీరు, ధాన్యం రవాణా, నమోదు ప్రక్రియలు, కాంటా వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కల్లాల్లో ఇంకా ఎంత ధాన్యం ఉంది ఎంత ధాన్యం కాంటా చేయాలి అనే విషయాలను తెలుసుకొని, రిజిస్టర్‌లు, ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని లారీలు కేంద్రానికి చేరుకున్నాయి ఎన్ని అన్‌లోడింగ్ పూర్తయ్యాయ ప్రస్తుతం మిల్లులో ఎన్ని లారీలు ఉన్నాయనే వివరాల గురించి ఆరా తీశారు. ధాన్యం నిల్వలు ఆలస్యం కాకుండా అత్యంత ప్రాధాన్యతతో అన్‌లోడింగ్, రవాణా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీల సంఖ్య, అందుబాటులో ఉన్న హమాలీలు ఎంత మంది అనే వివరాలు తెలుసుకొని, అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా రెండు లారీల ద్వారా తక్షణమే లోడింగ్ చేయాలని తహసీల్దార్ కు సూచించారు.

ఓపీఎంఎస్ నమోదు ఎన్ని పూర్తయ్యాయో? పర్యవేక్షించి, రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వలు ఎక్కువ కాలం కేంద్రాల్లో నిల్వ ఉండకుండా వేగవంతంగా లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతమైన కొనుగోళు,, రవాణా, చెల్లింపుల ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, రైతుల వద్ద నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదుల కోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800-425-6605 లో సంప్రదించాలని రైతులకు సూచించారు. అదే విధంగా రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు.

## ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు..!







**– అధికారులకు డీఆర్‌డీఓ హెచ్చరిక**

**– నల్లబెల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డీఆర్‌డీఓ నాగపద్మజ**

**సంగెం,మే27(ప్రజాజ్యోతి) :** మండలంలోని నల్లబెల్లి గ్రామంలో బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డీఆర్‌డీఓ) కే.నాగపద్మజ ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకం కింద అర్హులైన కూలీలందరికీ పనులు కల్పించాలని,నిబంధనల ప్రకారం కొలతల ఆధారంగానే వేతనాలు చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రికార్డులను పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో తాగునీరు,నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు హేమలత వీరేశం, స్థానిక అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఎస్సీ స్టడీ సర్కిల్ బలమైన వేదిక కావాలి..

**– ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొవాలి.. – హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజాజ్యోతి) :**

నిరుద్యోగ యువత ఉద్యోగ సాధనలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక బలమైన వేదికగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. వడ్డేపల్లి సమీపంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. స్టడీ సర్కిల్‌లో అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, గతంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తూ విజయాన్ని సాధించాలని సూచించారు. పేద నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత శిక్షణ అందించి పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దడమే ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ సర్కిళ్లు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాల సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తులో ఉన్నత అధికారులుగా ఎదిగే అవకాశాన్ని వదులుకోకుండా క్రమశిక్షణతో చదువుతూ లక్ష్య సాధనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణా అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా అధికారి బి.నిర్మల, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె.జగన్మోహన్, వార్డెన్ కృష్ణ, కనకరాజు, బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి

**– మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**రాజపర్తి మే 27 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీకీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌరీ ఉప్పలయ్య ఇటీవల ఆరోగ్యంతో మరణించగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు బుధవారం మృతుని నివాసానికి వెళ్లి ఆయన. చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,కుటుంబ సభ్యులను



పరామర్శించి, ప్రగాఢ సానుభూతినీ తెలియజేసిన.. మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుదీర్ రేడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆకుల సురేంద్రరావు. ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడుడఉప సర్పంచ్ మచ్చ రమేష్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,వర్ధన్నపేట ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్, మండల పార్టీ నాయకులు రామారావు,కుంట మధు,రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్,గౌరీ ఎల్లయ్య గౌరీ ఉప్పలయ్య,ఐత శివ,పరుశు రామ్ మరియు స్థానికులు పాల్గొని నివాళులర్పించారు.

## స్థానిక కార్మికుల తొలగింపుపై ఆందోళన



**హసన్‌పర్తి, మే 27(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్‌లోని రైల్వే ఇటుకల తయారీ సంస్థ వద్ద స్థానిక కార్మికులు బుధవారం ఆందోళనకు దిగారు. సంస్థలో పని చేస్తున్న 30 మంది స్థానిక కార్మికులను తొలగించారని ఆరోపిస్తూ నిరసన చేపట్టారు. స్థానిక కార్మికులను తొలగించి ఒడిశా రాష్ట్రానికి చెందిన వారిని విధుల్లోకి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్మికుల పట్ల యాజమాన్యం వివక్షత చూపుతోందంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. వెంటనే తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. గత నాలుగు దశాబ్దాలుగా సంస్థలో పనిచేస్తున్న తమను పక్కనపెట్టి ఇతర రాష్ట్రాల కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వడం అన్యాయమని కార్మికులు వాపోయారు. స్థానికులకు ఉపాధిలో ప్రాధాన్యం కల్పించాలని కోరారు.

## ధాన్యం బస్తాల లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి

**– రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి**


**– ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 27 (ప్రజాజ్యోతి) :** ధాన్యం బస్తాల లోడింగ్ ను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది, జఫర్ గూడెం గ్రామాల పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో కొనుగోళ్ల నిర్వహణ తీరు, ధాన్యం రవాణా, నమోదు ప్రక్రియలు, కాంటా వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కల్లాల్లో ఇంకా ఎంత ధాన్యం ఉంది? ఎంత ధాన్యం కాంటా చేయాలి? అనే విషయాలను తెలుసుకొని, రిజిస్టర్‌లు, ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని లారీలు కేంద్రానికి చేరుకున్నాయి? ఎన్ని అన్‌లోడింగ్ పూర్తయ్యాయి? ప్రస్తుతం మిల్లులో ఎన్ని లారీలు ఉన్నాయనే? వివరాల గురించి ఆరా తీశారు. ధాన్యం నిల్వలు ఆలస్యం కాకుండా అత్యంత ప్రాధాన్యతతో అన్‌లోడింగ్, రవాణా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీల సంఖ్య, అందుబాటులో ఉన్న హమాలీలు ఎంత మంది? అనే వివరాలు తెలుసుకొని, అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా రెండు లారీల ద్వారా తక్షణమే లోడింగ్ చేయాలని తహసీల్దార్‌కు సూచించారు. ఓపీఎంఎస్ నమోదు ఎన్ని పూర్తయ్యాయో? పర్యవేక్షించి, రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వలు ఎక్కువ కాలం కేంద్రాల్లో నిల్వ ఉండకుండా వేగవంతంగా లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతమైన కొనుగోళ్లు, రవాణా, చెల్లింపుల ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, రైతుల వద్ద నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదుల కోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800-425-6605లో సంప్రదించాలని రైతులకు సూచించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు.

## జీవనోపాధికి అండగా 'అభయ ఫౌండేషన్'

**– చిప్ప సంతోష్‌కు ఎలక్ట్రిక్ ఆటో అందజేత**



**వరంగల్ సిటీ, మే 27(ప్రజాజ్యోతి) :** నగరంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన చిప్ప సంతోష్ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తూ ఆటో కిరాయికి నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా కిరాయికి ఆటో దొరకకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలో 'అభయ ఫౌం డేషన్ చారిటబుల్ ట్రస్ట్' సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్న సంతోష్, ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తిని కలిసి తన కుటుంబ పరిస్థితిని వివరించాడు. అతని పరిస్థితిని తెలుసుకున్న అంబు కీర్తి సహృదయంతో స్పందించి, కుటుంబానికి స్థిరమైన జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో పర్యావరణానికి హానికరం కాని ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయంతో సంతోష్‌కు బుధవారం ఎలక్ట్రిక్ ఆటోను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి మాట్లాడుతూ అవసరంలో ఉన్న కుటుంబాలకు తోడ్పాటు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ శ్రీలేఖతో పాటు శ్రీలత, జ్యోతి, రవికుమార్, జితేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్‌కు గోవుల కుర్బానీ ఇవ్వోద్దు

**– గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి**



**తుంగతుర్తి, మే 27,(ప్రజా జ్యోతి) :** బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ముస్లింలు గోవులను కుర్బానీ ఇవ్వవద్దని నియోజకవర్గ మైనార్టీ సంఘం నాయకులు మొహమ్మద్ నసీరుద్దీన్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ... భారతదేశంలో గోవును కోట్లాదిమంది హిందువులు పవిత్రంగా గోమాతగా పూజిస్తారని తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడుకునేందుకు హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కుర్బాని ఇవ్వకూడదని మత పెద్దలు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు.దేశంలో శాంతి సోదర భావం, సౌభ్రాతత్వం, నెలకొనాలంటే ప్రజలు ఒకరి మతాలను మరొకరు పరస్పరం గౌరవించు కోవాలన్నారు. గోరక్షణ కేవలం ఒక మతానికి సంబంధించినది కాదని అది భారతీయ సంస్కృతిలో వ్యవసాయం రంగంలో గోవు వెన్నుముకని అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గోవును జాతీయ జంతువుగా ప్రకటించి చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు.

# లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లుగా బండి వీరభద్రరావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు నియామకం





**– ఉచిత న్యాయ సహాయాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి**

**కోదాడ టౌన్, మే 27 (ప్రజా జ్యోతి) :** కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాదులు బండి వీరభద్రరావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లుగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ లక్ష్మీ శారద ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి ఏడీఎం కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా బండి వీరభద్రరావు అనంతగిరి, కోదాడ రూరల్ మండలాలు, రెండవ ఏడీఎం కోర్టు కౌన్సిల్ గా ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు మునగాల, చిలుకూరు మండలాలుకు వ్యవహరించానున్నారు. లక్ష రూపాయల లోపు వార్షిక ఆదాయం కలిగిన నిరుపేదలు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అందించే ఈ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వీరభద్రరావు, వెంకటేశ్వర్లు నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మేకల వెంకట్రావు,రామకృష్ణ, గట్ల నరసింహారావు, సిహెచ్ రామిరెడ్డి, యశ్వంత్ రామారావు, ఎంవిఎస్ శాస్త్రి, కె.వి, నవీన్ కుమార్ తదితర న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదంలో మరణించిన తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**కోదాడ టౌన్, మే 27 (ప్రజా జ్యోతి) :** కోదాడలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ, ఇటీవల సీతారాంపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఫోటోగ్రాఫర్ ఇమ్రాన్ కుటుంబాన్ని కోదాడ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు మానవత్వంతో ఆదుకున్నారు. ఇమ్రాన్ మృతితో బాధలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సంకల్పంతో యూనియన్ సభ్యులు విరాళాలు సేకరించారు. సభ్యులందరూ కలిసి ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సహాయం అందించగా మొత్తం రూ.60,500 జమ అయింది. ఈ నగదును బుధవారం యూనియన్ ప్రతినిధులు కోదాడలోని ఇమ్రాన్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు విరాళాలు అందించిన ప్రతి ఒక్క ఫోటో, వీడియోగ్రాఫర్‌కు అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వనపర్తి వర్మ,మరికంటి లక్ష్మణ్, పిల్లుట్ల వెంకట్, శ్రీరామ్ కలర్ ల్యాబ్ వాసు,స్వామి, శ్యామల సైదులు, ప్రభాకర్, అల్లా బక్షు,శంకర్, నరేష్,అహమ్మద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఖుర్బానీ లో గోవు లను కోయ వద్దు

**– ప్రభుత్వ నిర్ణయానికి ముస్లిం సోదరులు కట్టుబడి ఉండాలి**

**– జాతీయ స్థాయిలో మత పెద్దల నిర్ణయం మేరకు గోవుల ను వధించ వద్దు**

**– ఆవును జాతీయ జంతువుగా గుర్తించాలి**

**– కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్**



**కోదాడ టౌన్,మే 27 (ప్రజాజ్యోతి) :** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఖుర్బానీ లో గోవులను కోయ వద్దని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. బుధవారం కోదాడ పెద్ద మసీదులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవులను వధించ వద్దని ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ముస్లింలందరూ పాటించాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో మత పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నారని వారి నిర్ణయం మేరకు గోవులను కుర్బానీ ఇవ్వ వద్దన్నారు. ఆవును జాతీయ జంతువుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్వ మతాలను గౌరవించాలని, ఎవరి మనోభావాలను దెబ్బతీయ వద్దని అన్నారు. భారతదేశం లౌకిక భారతదేశం అని, దేశంలో అందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలన్నారు. బక్రీద్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించ వద్దన్నారు. ఈ సమావేశంలో మత పెద్దలు ఎస్ కే ముఫ్తీ అతహర్,మౌలానా అహమ్మద్ నాద్వి,మౌలన అయూబ్, మౌలన హామీ ద్, మౌలానా అతహార్,ఆఫీస్ సిరాజ్, ముక్తి అబ్దుల్ ఖాదిర్, షమ్మీ, జహీర్,కాజా, బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీఎల్ దరఖాస్తుదారులకు అదనపు భారమేయొద్దు : డా. కొర్ర కిషన్ నాయక్



**దేవరకొండ, మే 27, (ప్రజాజ్యోతి) :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బీపీఎల్ కార్డుదారులు సమాచార హక్కు చట్టం ప్రకారం ఎన్ని పేజీల సమాచారాన్నైనా పూర్తిగా ఉచితంగా పొందవచ్చని రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ తెలిపారు. చాలా మంది ప్రజా సమాచార అధికారులు దరఖాస్తు రుసుం మాత్రమే మినహాయింపు అని, సమాచారం కాపీలకు పేజీకి రూ.2 చొప్పున చెల్లించాలని చెబుతున్నారని, ఇది చట్ట నిబంధనలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(5) ప్రకారం బీపీఎల్ కార్డుదారుల నుండి ఎటువంటి రుసుం వసూలు చేయరా దని స్పష్టంగా ఉందన్నారు. దరఖాస్తు రుసుంతో పాటు కోరిన సమాచారాన్ని కూడా పూర్తిగా ఉచితంగా అందించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని వివరించారు. అలాగే దరఖాస్తుదారులకు పంపే సమాచారానికి సంబంధించి పోస్టల్ చార్జీలు రూ.50 వరకు ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని, రూ.50 దాటిన అదనపు పోస్టల్ ఖర్చును మాత్రమే దరఖాస్తుదారు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని 2012 నిబంధనలు మరియు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా తెలియజేస్తున్నాయని చెప్పారు.కేంద్ర సమాచార కమిషన్ కూడా రెండు కేసుల్లో బీపీఎల్ కార్డుదారులకు పూర్తిగా ఉచిత సమాచారం అందించాలని ఆదేశించిందన్నారు. అలాగే ఒరిస్సా హైకోర్టు కూడా తెల్ల రేషన్ కార్డుదారులు సమాచారం కాపీలకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.తెల్ల రేషన్ కార్డు కలిగినవారు తమ దరఖాస్తుకు రేషన్ కార్డు జిరాక్స్ జతచేస్తే సరిపోతుందని తెలిపారు. ప్రజా సమస్యలు, సూచనలు, సమాచార హక్కు చట్టంపై సలహాల కోసం 9885122095 నంబర్‌ను సంప్రదించవచ్చని డా. కొర్ర కిషన్ నాయక్ పేర్కొన్నారు.

# వడదెబ్బ తగిలి వాచ్ మెన్ మృతి



**ఆలేరు మే 27 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కోలనుపాక గ్రామంలో సోమేశ్వర స్వామి ఆలయం వద్ద వాచ్ మెన్ గా పనిచేస్తున్న బండపల్లి పాండు 40 సంవత్సరాలు బుధవారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ తగిలి అస్వస్థకు గురికాగా దగ్గర్లో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మరణించారు. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# దళిత రైతులపై వివక్ష



**ఆలేరు మే 27 ప్రజా జ్యోతి :** నేటి 21వ శతాబ్దంలో కూడా దళితులపై ఇప్పటికీ వివక్ష చూపుతున్నా తెలంగాణ వికాస్ బ్యాంక్ దళితుల వ్యవసాయ భూములైనటువంటి ఎస్సీ కార్పొరేషన్ ఉ లావణ్య పట్టా భూములపై పంట రుణాలు ఇవ్వమని వివక్ష చూపుతున్నారు. కేవలం పట్టా భూములకు మాత్రమే పంట రుణాలు ఇస్తాము ప్రభుత్వ భూములకు పంట రుణాలు ఇవ్వమని చెప్పి బ్యాంకు నుండి వెళ్లగొడుతున్నారు ఏ భూమైతే ఏంటి పట్టాదారులు కదా పట్టా పుస్తకం ఉంది కదా పంటకు రుణమివ్వడానికి మీకేంటి ఇబ్బంది అని ప్రశ్నిస్తే నేను పై ఆఫీసర్ ని అడగాలి అని పనికిమాలిన సాకులు చెబుతూ దళిత రైతులు పంట పెట్టుబడికి వడ్డీ వ్యాపారులను కలిసి మోసపోయిన రోజుల్లో మార్పు వస్తుంది అనుకుంటే మార్పు కాదు గాని రైతుకు పెట్టుబడి సాయం సరిగా ఇవ్వరు బ్యాంకుకెళ్తే పంటలను ఇవ్వరు రైతు పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలి ఇంకెన్ని రోజులు రైతుల తలరాతలు మారవా అలాగే దళితుల భూములకు పంట రుణం ఇవ్వమని ఏదైనా జీవో చూపించండి. మా బాధ ఇంకెవరికి చెప్పుకోవాలి అర్థం కాని పరిస్థితిలో రైతులు ఆత్మహత్యలకు వెళ్లి దరిద్రమైన పరిస్థితి ఇలాంటి సంఘటన లు కారణం అవుతున్నాయి కావున వెంటనే తెలంగాణ గ్రామీన వికాస్ బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకొని మాకు పంట రుణం ఇప్పించి న్యాయం చేయగలరని ఈ సభ్య సమాజాన్ని వేడుకుంటున్న దళిత మహిళ దొంతుల ఉపేంద్ర అంటున్నారు.

# సోషల్ మీడియా క్రేజ్ కోసం దారుణ హత్య

- కిరాతకుడు సోమేష్ అరెస్ట్
- గణపవరం యువకుడి హత్య కేసును ఛేదించిన కోదాడ రూరల్ పోలీసులు
- ఫేమస్ కావాలనే వికృత ఆలోచనే కారణం
- మీడియాకు వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ రూరల్, మే 27(ప్రజాజ్యోతి) :** సూర్యాపేట జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన గణపవరం యువకుడు బాల్గురి గణేష్ దారుణ హత్య కేసును కోదాడ రూరల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. అత్యంత పాశవికంగా హత్య చేసి, పోలీసులకు ఎలాంటి ఆధారాలు దొరకకుండా తప్పించుకోవాలని చూసిన ప్రధాన నిందితుడు సోమేశ్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే రెండవ, మూడవ, నాల్గవ నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపగా, తాజాగా అసలు సూత్రధారి అయిన మొదటి నిందితుడు పోలీసుల వలలో చిక్కాడు. బుధవారం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు.

**ఫేమస్ అవ్వాలనే పిచ్చితోనే... పక్కా స్కెచ్ :** సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే వికృత ఆలోచన, ఫోటోల విషయంలో ఏర్పడిన విభేదాల నేపథ్యంలోనే సోమేష్ ఈ కిరాతకానికి ఒడిగట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది. హత్యకు ముందు నుంచే పక్కా స్కెచ్ వేసుకున్న నిందితుడు.. ఎలాంటి సాంకేతిక ఆధారాలు దొరకకుండా ప్రతి అడుగులోనూ తీవ్ర జాగ్రత్తలు తీసుకున్నాడు. పథకం ప్రకారం గణేష్‌ను ఒక నిర్మానుష్య ప్రాంతానికి పిలిపించి మొదట రాయితో దాడి చేశాడు. అనంతరం గొంతు బిగించి, కత్తితో గొంతు కోసి అత్యంత క్రూరంగా హతమార్చాడు.

**సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి గుట్టు రట్టు :** నిందితుడు ఎంత ప్లాన్‌గా వ్యవహరించినప్పటికీ,కోదాడ రూరల్ పోలీసుల నిఘా, సాంకేతిక విశ్లేషణ, అనుమానితుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల కేసు త్వరగా కొలిక్కి వచ్చింది. హత్య అనంతరం పరారీలో ఉన్న సోమేశ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. హుజూర్నగర్ ప్రాంతంలో నిందితుడు సోమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్, బైక్, రక్తపు మరకలు ఉన్న దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలం నుంచి రక్తపు మరకలు ఉన్న రాయి, దుస్తులు సేకరించినట్లు డీఎస్పీ తెలిపారు.?సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, వికృత చేష్టలతో నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

**పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు :** కేసును అత్యంత వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసిన కోదాడ రూరల్ పోలీసులను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ ప్రత్యేకంగా అభినందించారు. కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంసలు దక్కాయి. ఈ విలేకరుల సమావేశంలో ఇంచార్జ్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి, మేళ్లచెరువు సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతలపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పరమేష్ మరియు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.?ఫేమస్ కావాలనే పిచ్చి చివరకు ఓ నిండు యువకుడి ప్రాణాలను బలితీసుకోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## కోదాడలో వర్చువల్‌గా మహానాడు

# భారీగా తరలివచ్చిన తెదేపా శ్రేణులు







**– కోదాడలో తెదేపా మహానాడు కోలాహలం**

**కోదాడ టౌన్,మే 27 (ప్రజా జ్యోతి) :** నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు బుధవారం కోదాడ లో ఘనంగా నిర్వహించారు. మహానాడు కోఆర్డినేటర్లు ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్ ల ఆధ్వర్యంలో వర్చువల్ పద్ధతిలో ఏర్పాటు చేసిన ఈ మహాసభకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తెదేపా శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సభలో లైవ్ స్క్రీన్ల ద్వారా అధినాయకత్వ సందేశాన్ని కార్యకర్తలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్ల నేటికీ ప్రజల్లో ఏమాత్రం అభిమానం తగ్గలేదని రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింతగా పోరాడుతామన్నారు. నాయకులు సభా వేదిక పైకి తరలివచ్చి ఐక్యతను చాటుతూ కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని జై తెలుగుదేశం, జై చంద్రబాబు, ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో సాగర్ ఇన్చార్జి ముప్వ అరుణ్ కుమార్, హుజూర్నగర్ మండవ వెంకటేశ్వర్లు, చాగంటి వెంకటేశ్వరరావు, జడ రాములు, కొల్లు సత్యనారాయణ,భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు, కోలా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పిల్లల మధ్య సయ్యద్ బాబా పుట్టినరోజు వేడుకలు

**ఆర్భాటాలకు దూరంగా అనాథల చెంత పుట్టినరోజు వేడుకలు**







**కోదాడ టౌన్,మే 27 (ప్రజా జ్యోతి) :** కోదాడ పట్టణంలోని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ బాబా తన జన్మదిన వేడుకలను బుధవారం అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ఆశ్రమ పిల్లల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మిత్రులు, ఆశ్రమ నిర్వాహకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సయ్యద్ బాబా మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఇలాంటి దివ్యాంగులు, అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వేడుకల పేరిట డబ్బులు వృధా చేయకుండా పేదలు,సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. శనగల రాధాకృష్ణ ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుర్రి నాగరాజు, వేముల శ్రీను, శనగల సతీష్, ఏర్పుల శ్రావణ్, ముత్యాలరావు, తిరుపతిరావు, కర్ల శివ, మాజీ కౌన్సిలర్ మదార్,స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది

**– అన్ని గ్రామపంచాయతీ భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి – పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్**

**– చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జల శక్తి అభియాన్ జనసంచాయ్ – జన్ భాగీదారి కార్యక్రమాలను పరిశీలన**





**చిట్యాల మే 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధ్యానత ఇస్తున్నదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. బుధవారం ఆయన చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జల శక్తి అభియాన్ జనసంచాయ్-జన్ భాగీదారి కార్యక్రమాలను పరిశీలించారు. అంతేకాక ఉపాధి కూలీలతో మాట్లాడి పనులు ఎలా జరుగుతున్నాయని......? వేతనాలు సమయానికి అందుతున్నాయా....? అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారా....? అనిఅడిగి తెలుసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పనులు చేస్తున్నామని, రోజుకు సుమారు రూ.300 వరకు కూలి అందుతోందని మహిళ కూలీలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16.20 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా, నల్గొండ జిల్లాలో 1.20 లక్షల మంది పనిచేస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీల నమోదులో రాష్ట్రంలో ముందంజలో ఉన్న నల్గొండ జిల్లాను జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మహిళా సంఘాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.870 కోట్లు, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల నిర్వహణకు రూ.1300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీ భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నకాపర్తి చెరువును పరిశీలించి, ఉపాధి పనుల్లో తీస్తున్న మట్టిని రైతుల పొలాల్లో వేయడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, చిన్నకాపర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ప్రస్తుతం ఉన్న 800 కుటుంబాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను 500కు పెంచాలని చెప్పారు. గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించి ద్రాక్ష, కాకర, చింత, అశ్వగంధ, కరివేపాకు, నేరేడు, బాదం, రాగి, మామిడి వంటి మొక్కలను పరిశీలించారు. గ్రామంలో రహదారులు, హెల్త్ సెంటర్, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులను కూడా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నకాపర్తి గ్రామంలో ఉపాధి పథకాల అమలుపై ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఉపాధి కూలీలకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టెంట్లు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జిల్లాకు జాతీయ అవార్డు రావడం గర్వకారణమన్నారు. జలసంచాయ్ జన భాగీదారి పథకంపై మే 11 నుంచి జూన్ 10 వరకు ఆరు నియోజకవర్గాల్లో నాలుగు బృందాలతో ప్రచార రథాలు తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఏపీ డి నరసింహారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, గ్రామ సర్పంచ్ సుందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెంట ఉన్నారు.

### ఇందల్వాయిలో వివోఏల
## నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది
– కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 26**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం వద్ద వివోఏలు చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు విధులు నిర్వహణకు అవసరమైన నెట్ సౌకర్యాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. అదేవిధంగా 58 జీవోను వెంటనే రద్దు చేయాలని పనికి తగిన పారితోషకం ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్రిక్తవం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సరళ కవిత లావణ్య సువర్ణ కిషన్ రాధిక భాగ్య సప్న అజిత పాల్గొన్నారు.

### విజయరెడ్డి పార్థివదేహానికి
## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఘన నివాళి
– అనారోగ్యంతో మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి సతీమణి కన్నుమూత
– కాంగ్రెస్ పార్టీ ప్రముఖులతో అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి ) మే 27**
మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి సతీమణి విజయ రెడ్డి అనారోగ్యంతో మరణించిన ఘటన బాధాకరమని నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. విజయ రెడ్డి అంత్యక్రియలు హైదరాబాద్ లోని వారి నివాసంలో బుధవారం నిర్వహించగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి,





తాహెర్ బిన్ హందాని తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరెడ్డి పార్థివదేహం వద్ద పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి .. ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

### పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చూపిన
## బాటలో నడుద్దాం: ఎమ్మెల్యే భూపతి రెడ్డి
– నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి
– ఆ మహనీయుడి సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యే
– ప్రతి ఒక్కరు నెహ్రూ చూపిన మార్గంలో నడవాలని పిలుపు

**నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి ) మే 27**
భారతదేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఆ మహనీయుడి 62 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆ మహనీయుడు నడిపిన కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.



## కమ్మర్‌పల్లిలో అక్రమ గ్యాస్ సిలిండర్ల సీజ్
– ఒకరిపై కేసు నమోదు

**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే 27 :**
కమ్మర్ పల్లి మండల కేంద్రం లొ అక్రమంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచి, చిన్న బుడ్లలోకి గ్యాస్ నింపుతున్నారనే ఫిర్యాదు మేరకు నిజామాబాద్ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ పవన్ ఆధ్వర్యంలో బుధవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని భరతమాత విగ్రహం వద్ద గల సందులో నివసిస్తున్న కావలి యాదగిరి అనే వ్యక్తి ఇంట్లో తనిఖీ చేయగా, అక్రమంగా నిల్వ ఉంచిన 5 గ్యాస్ సిలిండర్లు లభ్యమయ్యాయి. ఆ సిలిండర్లను అధికారులు తక్షణమే సీజ్ చేసి, నిందితుడిపై కేసు నమోదు చేశారు. అనంతరం వాటిని గ్యాస్ గోదాంకు అప్పగించారు. గృహ అవసరాలకు సంబంధించిన సిలిండర్లను వ్యాపార నిమిత్తం ఉ పయోగించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉ



ల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ దాడికి సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లయ్) గారికి నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్ కుమార్, జీపీఓలు కె. అశోక్, పి. అజయ్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కబ్జాపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 27**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి పెద్ద చెరువు కబ్జాపై బుధవారం రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గారిని హైదరాబాదులో తన నివాసంలో కలవడం జరిగింది. చెరువు కబ్జా విషయమై ఎమ్మెల్యే గారితో వివరంగా చర్చించి. కబ్జాకు గురైన శికం భూమిని వెంటనే సర్వే నిర్వహించి టెన్సింగ్ వేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. చెరువు కబ్జాకు గురవుతోందని వెంటనే రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువును పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే జరుగుతున్నప్పుడు అందరూ సహకరించాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్ ఉప సర్పంచ్ వీడీసీ సభ్యులు శాలువా బొకేతో సన్మానించారు. గ్రామంలోని వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకని గంగమని గంగారం. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. వీడిసి అధ్యక్షులు మహేందర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్. వీడిసి సభ్యులు హనుమంతు జితేందర్ రాశుల సత్యం లోకల్ పెద్ద గంగారం తదితరులు పాల్గొన్నారు



### ఇందల్వాయి శాండీ మార్కెట్
## (ఎద్దుల మార్కెట్) వద్ద ప్రత్యేక తనిఖీలు









**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 27**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయిలో ప్రతి బుధవారం ఎడ్ల అంగడి జరుగుతున్న నేపథ్యంలో బక్రీద్ సందర్భంగా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించిన ఏసీపీ ప్రకాష్ బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణా నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపీ శ్రీ ప్రకాష్ గారు శాండీ మార్కెట్ (ఎద్దుల మార్కెట్) వద్ద తనిఖీలు చేపట్టి, పశువుల కొనుగోలు--అమ్మకాల వివరాలు, రవాణా పత్రాలు అనుమతులను పరిశీలించారు. అనంతరం ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేసి, అక్రమంగా పశు వులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల రవాణా సమయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా రవాణా చేయరాదని సూచించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని అవగాహన కల్పించారు. బక్రీద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని ఏసీపీ ప్రకాష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి ఎస్సై సందీప్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### అకాల వర్షాలతో రైతులకు నష్టం
## కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి
– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 27. (ప్రజాజ్యోతి)**
జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామంలో ఉన్న గురు రాఘవేంద్ర రైస్ మిల్‌ను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, రవాణా , మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష చేసి ప్రతి రోజు కనీసం 15





లారీల దాన్యం దింపుకోవాలి అని మిల్లర్ లను ఆదేశించారు. అనంతరం శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌లను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ ఉండకుండా కంధకం కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను



టార్పాలిన్‌లతో క్రింది నుండి పైకి, పైనుండి క్రిందకు కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్ ,సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### బక్రీద్ ముందస్తు ఏర్పాట్లను
## పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్
– ఇప్ప ఉమారాణి శ్రీనివాస్
– ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం

**కామారెడ్డి ప్రతినిధి మే 27. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి పట్టణంలోని ఈద్గాల వద్ద వేగంగా సాగుతున్న పనులు ముస్లింల పవిత్ర పండుగ 'త్యాగాల నిరతి బక్రీద్'ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసుకోవడానికి మున్సిపల్ శాఖ తరఫున అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను చకచకా పూర్తి చేస్తున్నట్లు కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన ఈద్గాల వద్ద జరుగుతున్న ముందస్తు పనులను మున్సిపల్ కౌన్సిలర్లు మరియు అధికారులతో కలిసి ఆమె స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పండుగ రోజున ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ తరఫున పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ హన్మంత్ రావు, కౌన్సిలర్లు గ్యార అఖిల, వాజీద్, అంజాద్, జావీద్,





అన్వర్, లడ్డు, నిట్టు గంగాధర్, కో-ఆప్షన్ మెంబర్ అలీబిన్ అబ్దుల్లా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్యార సాయిలు, అమీర్, మున్సిపల్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది మరియు ముస్లిం మత పెద్దలు అమీర్,హైమద్ పాల్గొన్నారు.

## రాజంపేటలో శ్రీ పెద్దమ్మ ఉత్సవాల ఆరంభం
– భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఘన స్వాగతం

**కామారెడ్డి రూరల్ మే 27 ప్రజా జ్యోతి**
రాజంపేట మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ ఉ త్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ప్రత్యేక పూజలతో అమ్మవారికి స్వాగతం పలికిన భక్తులు, గ్రామ ప్రధాన కూడలి నుంచి పెద్దమ్మతల్లిని సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు నీటి బిందెలు, కొబ్బరికాయలతో అమ్మవారిని ఆహ్వానించి భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. ఊరేగింపు సందర్భంగా భక్తి గీతాలు, డప్పు వాయిద్యాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. సాయంత్రం నల్ల పోచమ్మకు బోనాలు సమర్పించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉ త్సవాలకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



### అకాల వర్షాలతో
## తిమ్మక్‌పల్లి రైతులకు తీవ్ర నష్టం
– వడ్ల కుప్పలు కొట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతమైన అన్నదాతలు – కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ గుర్రపు లక్ష్మి
– వెంటనే వడ్లు కొనుగోలు చేయాలని అధికారులకు విజ్ఞప్తి
– లారీ డ్రైవర్లు, రైస్ మిల్లర్ల తీరుపై రైతుల ఆగ్రహం






**కామారెడ్డి రూరల్, మే 27 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో కురిసిన అకాల వర్షాలు రైతుల జీవితాల్లో విషాదాన్ని నింపాయి. ఎన్నో ఆశలతో, అప్పులు చేసి, కుటుంబ సభ్యుల కష్టార్జిత శ్రమతో పండించిన వడ్లు కొనుగోలు కేంద్రాల వద్దనే వర్షపు నీటిలో తడిసి కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, పెరిగిన సాగు ఖర్చులు, కార్మికుల కొరత, ఎరువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ అకాల వర్షాలు మరింత భారంగా మారాయి. గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద భారీగా నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో నాణ్యత తగ్గిపోతుందేమోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. కొంత ధాన్యం నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. "పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడి పండించిన పంట కళ్లముందే ఇలా నాశనం కావడం చాలా బాధగా ఉంది" అంటూ రైతులు తమ గోడును వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన టార్పాలిన్లు, గిడ్డంగులు, రక్షణ చర్యలు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాల సమాచారం ముందుగానే ఉన్నప్పటికీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోలేదని ఆరోపించారు. ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి తరలించి ఉంటే ఇంత నష్టం జరిగేదే కాదని రైతులు పేర్కొన్నారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గుర్రపు లక్ష్మి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే తడిసిన వడ్లను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను సర్పంచ్ ఎదుట వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, లారీలు సమయానికి రాకపోవడంతో వడ్లు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే ఉండిపోతున్నాయని తెలిపారు. కొంతమంది లారీ డ్రైవర్లు అదనపు డబ్బులు డిమాండ్ చేస్తూ రైతులను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు రైస్ మిల్లర్ల నిర్లక్ష్య ధోరణి కూడా రైతులకు పెద్ద సమస్యగా మారిందని రైతులు వాపోయారు. తడిసిన ధాన్యాన్ని తీసుకోవడంలో రైస్ మిల్లర్లు వెనుకంజ వేస్తున్నారని, చిన్న చిన్న కారణాలు చూపిస్తూ కొనుగోలును ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. "ఒకవైపు ప్రకృతి మమ్మల్ని నష్టపరుస్తుంటే, మరోవైపు కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం, లారీ డ్రైవర్ల వ్యవహారం, రైస్ మిల్లర్ల తీరుతో మరింత నష్టపోతున్నాం" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించాలని, తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించి ధాన్యం త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రైతు కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలని, అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకోవాలని తిమ్మక్‌పల్లి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

### మహిళా శక్తి వారోత్సవాలతో
## రాజంపేట మండలంలో సందడి
– ఘనంగా మండల సమైక్య సర్వసభ్య సమావేశం
– మహిళల ఆర్థికాభివృద్ధి, సంఘాల బలోపేతంపై చర్చ

**కామారెడ్డి రూరల్, మే 27 (ప్రజా జ్యోతి):**
రాజంపేట మండలంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండల సమైక్య సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో బాలకృష్ణ హాజరయ్యారు.





కార్యక్రమంలో మహిళా శక్తి వారోత్సవాల ప్రాధాన్యత, స్నేహ సంఘాల ఏర్పాటు, మహిళల సాధికారత, గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర వంటి అంశాలపై చర్చించారు. "ఒక కుటుంబంలో ప్రతి మహిళ ఏదో ఒక సంఘంలో సభ్యురాలిగా ఉండాలి" అనే నినాదంతో మండల సమైక్య తీర్మానం చేసింది. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని నిర్ణయించారు. మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ మహిళ అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి మహిళ ఏదో ఒక ఆదాయ వనరును ఏర్పరచుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కోరారు. ఏపీఎం రాజారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు ఐక్యంగా ఉంటే సమాజంలో మంచి మార్పులు తీసుకురాగలవని అన్నారు. మహిళల హక్కులు, బాధ్యతలు, సంఘాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన సంఘాలు, నాయకులను సన్మానించారు. కొండాపూర్ గ్రామానికి చెందిన గాంధీ మహిళా సంఘాన్ని ఉత్తమ సంఘంగా గుర్తించి అభినందించారు. అలాగే ఉత్తమ వీవోఏగా ఆరుగొండ ఇందిర, ఉత్తమ గ్రామ సంఘంగా రాజంపేట సాయిరాం గ్రామ సంఘాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య, ఏపీఎం రాజారెడ్డి, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు రైతుల నిరసన

- ట్రాక్టర్లతో తరలివచ్చి బైటాయించి భారీ ధర్నా
- తడచిన ధాన్యం సైతం కొంటాం - అదనపు కలెక్టర్ నగేష్ హామీ

**మెదక్ (ప్రజాజ్యోతి) మే 27 :** రాత్రి కురిసిన అకాల వర్షానికి తూకం వేసిపెట్టిన వేల బస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హవేలీ ఘణపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన రైతులు ట్రాక్టర్లో తరలివచ్చి మెదక్ కలెక్టరేట్ లో ఆందోళన చేపట్టారు..రైతుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు.తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలనీ నినాదాలు చేశారు..లారీలు, గన్ని సమస్య ను అదిగమించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.సర్ధన కొనుగోలు కేంద్రం లో 20 శాతం మాత్రం తూకం జరిగింది.. మిగిలిన 80 శాతం ధాన్యన్ని అలాగే ఉందని రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ నగేష్ ధర్నా చేస్తున్న రైతుల వద్దకు వచ్చి లారీలు పంపించి ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేస్తామని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని రైతులు ఎవరు





ఆందోళన చెందొద్దని అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు హామీ ఇచ్చారు.

# రైతన్న ఆగమాగం

- అర్ధరాత్రి అకాల వర్షం - తడిసి ముద్దయిన ధాన్యం
- తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి
- అధికారులు స్పదించకుంటే ఆందోళన చేపడతాం: రైతులు

**కొల్చారం,( ప్రజాజ్యోతి): మే 27 :** మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం ఉదయం వరకు కొల్చారం మండలంలోని రంగంపేట, సంగాయిపేట, పైతర, తుక్కాపూర్ కోనాపూర్ వైమాందాపూర్ గ్రామాలలో ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి రైతన్నలు ఆగమాగం అయ్యారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం రాశులు, తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి.ధాన్యం రాశుల కుప్పల చుట్టూ నీరు చేరింది. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ యజమానుల నిర్లక్ష్య మూలంగా 10 రోజుల క్రితం వేసిన ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలోనే ఉన్నాయని తూకం వేసిన 24 గంటల్లో ధాన్యం బస్తాలను మిల్లుకు తరలిస్తామన్న జిల్లా అధికారులు 10 రోజుల క్రితం తూకం వేసిన ధాన్యం తరలించడానికి లారీలు



పంపాలని రైతులు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించకపోవడం కారణంగానే తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం ఎలాంటి తరుగు లేకుండా మిల్లులకు పంపించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.





## నారిమణుల సంతోషమే గ్రామానికి రూపాంతరం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నారిమణుల సంతోషం, చైతన్యవంతమైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ శివకుమారి పేర్కొన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రామచంద్రాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ గీతా నరేందర్ అధ్యక్షతన మహిళా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించారు. మహిళలకు గృహ హింస నిరోధక చట్టం, పోష్ యాక్ట్, సామాజిక సమానత్వంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఆపద సమయాల్లో తక్షణ రక్షణ కోసం 181, 100 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని వివరిస్తూ,



సదస్సులో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత, పోలీస్ సిబ్బంది షరీఫ్, అంగన్వాడీ టీచర్ భగీరథమ్మ, ఆశా కార్యకర్త మాధవి, వార్డు సభ్యులు, కిశోర బాలికలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## తడిసిన పంటను కూడా కొనుగోలు చేస్తాం

**సిద్ధిపేట, మే 25, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం రైతులు మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తూ ఇమాం తెలిపారు.సిద్ధిపేటలో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సదానందంను కలిసి రైతుల ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అత్తు ఇమామ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిన్న కురిసిన వర్షాలతో మార్కెట్ యార్డుల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యం తడిసిపోయిందన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో అన్ని రాజకీయ పార్టీలు వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అయితే బీఆర్ఎస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, కావాలనే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అధికారం కోల్పోయిన తర్వాతే బీఆర్ఎస్‌కు రైతులు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించిన ఆయన, గతంలో రైతులు సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి సంకెళ్లు వేసిన సందర్భాలు మరిచిపోయారా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలు చేయాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.వచ్చే పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అత్తు ఇమామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు, గాయాజుద్దీన్, హర్షద్, దస్తగిరి, ముదసిరి తదితరులు పాల్గొన్నారు.



# భూమి ఆరోగ్యమే రైతు ఆర్ధిక భద్రతకు పునాది

**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 27:** పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయిన వరి, మొక్కజొన్న గడ్డి వంటి పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల నేల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని ఉమ్మడి మండలాల వ్యవసాయ అధికారులు ఝాన్సీ మరియు కవిత హెచ్చరించారు. పొలాలను త్వరగా శుభ్రం చేయాలనే ఉద్దేశంతో రైతులు పంట గడ్డిని కాల్చడం చేస్తున్నప్పటికీ, దీని ప్రభావం భూమి సారవంతం, పంట దిగుబడి మరియు పర్యావరణంపై తీవ్రంగా పడుతుందని తెలిపారు.కాల్చివేత కారణంగా నేలలోని సేంద్రియ కార్బన్ పూర్తిగా నశించి, నేల సారవంతం తగ్గిపోతుందని పేర్కొన్నారు. అలాగే ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు, వానపాములు, బ్యాక్టీరియా, శిలీంద్రాలు అధిక ఉష్ణోగ్రతల వల్ల నశించి, నేల జీవక్రియలు మందగిస్తాయని అన్నారు. దీని ఫలితంగా పోషకాల చక్రం దెబ్బతిని, భూమి ఉత్పాదకత తగ్గిపోతుందని వివరించారు.పంట గడ్డి కాల్చడం వల్ల నత్రజని, గంధకం వంటి ముఖ్య పోషకాలు వాతావరణంలో కలిసిపోతాయని, ఫాస్పరస్, పొటాషియం కూడా కొంత మేర నష్టపోతాయని తెలిపారు. దీంతో రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. అదేవిధంగా నేల గట్టిపడి నీరు ఇంకే సామర్థ్యం తగ్గిపోవడం, తేమ త్వరగా







- నేల ఆరోగ్యం కాపాడితేనే రైతు భవిష్యత్ భద్రం
- పంట గడ్డి కాల్చివేతపై వ్యవసాయ అధికారుల హెచ్చరిక
- వ్యవసాయ అధికారులు ఝాన్సీ, కవిత

ఆవిరైపోవడం వంటి సమస్యలు కూడా ఎదురవుతాయని వివరించారు.పర్యావరణ పరంగా కూడా పంట గడ్డి కాల్చడం ప్రమాదకరమని, వాయు కాలుష్యం, పొగమంచు, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు పెరిగి ప్రజల్లో శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలవుతాయని పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా మల్చింగ్, కంపోస్టింగ్, మట్టిలో కలపడం, హ్యాపీ సీడర్/సూపర్ సీడర్ వినియోగం, బయో డీకంపోజర్ స్ప్రేలు వంటి సుస్థిర పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు. ఈ విధానాలు నేల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా పంట దిగుబడులను కూడా పెంచుతాయని తెలిపారు.చివరగా రైతులు పంట గడ్డి కాల్చే అలవాటును మానుకుని, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించే దిశగా ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అంతా నాన్నే.. శభాష్ కూతుళ్లు

- పోలీసు ఉద్యోగ బాధ్యతల మధ్య కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన నాన్న
- తండ్రి కలలకు రూపం ఇచ్చిన కుమార్తెలు
- కష్టం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే
- ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తాజుద్దీన్
- ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఇద్దరు కుమార్తెలను ఘనంగా సన్మానించిన ఎస్పీ శ్రీనివాస రావు

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 27:** కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్యం... కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, పట్టుదల, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తుకుంది.మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి





చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వా నించి ఘనంగా సన్మా నించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు. అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని



చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే... ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎసై నరేష్, రైటర్ శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

# అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం

- మనోహరాబాద్ దండుపల్లి వద్ద కొనుగోలు కేంద్రం వద్ద అధికారులకు నిరసన సెగ
- సరైన సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడమే అధికారం నిర్లక్ష్యమే ఉంటున్న రైతు లు
- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్
- తాసిల్దార్ డౌన్ డౌన్ ఆర్డిఓ డౌన్ డౌన్ అంటూ రైతుల నినాదాలు
- చేతికొచ్చిన పంట కళ్ళలోనే తడిసి ముద్దవ్వడంతో కన్నీరు మున్నీరవుతున్న రైతులు

**మనోహరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి)** కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం ఆరబోసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం అన్నదాతలకు శాపంగా మారిందని రైతులు విలవిల గోసలు వెలదీస్తున్నారు. అకాల వర్షానికి తడిసి ముద్దవ్వడంతో ధాన్యం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను





డిమాండ్ చేశారు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో తాసిల్దార్ రాగానే తాసిల్దార్ డౌన్ డౌన్ అంటూ అన్నదాతలు నినాదాలు గుర్తించారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని తాసిల్దార్ ఆర్డీవోలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడం వర్షం వచ్చే సూచనలు ఉన్నాయని తెలిసిన అధికారులు నిద్రమత్తులో జోగి రైతులను రోడ్డుపాలు చేశారని అన్నదాతలు అధికారులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసిల్దార్ ను రైతు విలువ అంటే ఏందో తెలిసేటట్లుగా బుధవారం రోజంతా అక్కడ కూర్చోబెట్టి రైతుల బాధలు ఎట్లా ఉంటాయో చూడాలని తాసిల్దారును



కొనుగోలు కేంద్రం నుంచి వెళ్లకుండా అడ్డుకొని అక్కడే ఉండి రైతుల బాధలు చూడాలని రైతులు పట్టుకేసుకుని కూర్చున్నారు. ఓ పక్క ప్రభుత్వం వద్ద కొనుగోలు చేస్తున్నామని నమ్మబలికి బాటలు చెబుతూ అధికారులు ఆఫీసులకే పరిమితమై కొనుగోలు కేంద్రాలను సరిగ్గా పరిశీలించకుండా రైతులను చిన్నచూపు చూశారని రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. వరి ధాన్యం వీలైనంత త్వరగా కొనుగోలు చేయకపోతే జాతీయ రహదారిపై ధర్నాలు రాస్తారోకోలు తప్పవని అధికారులకు హెచ్చరికలు చేశారు..

# గాలి దుమారం వర్షాలకు అపార నష్టం

- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**కొండపాక మే 27 (ప్రజా జ్యోతి):-** కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి గాలి దుమారం వర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం బస్తాలన్నీ తడిచి ముద్దయ్యాయి. చెట్లు అక్కడక్కడ నేల కూలడంతో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. రాత్రి రెండు వరకు విద్యుత్తు సరఫరాలోఅంతరాయం ఏర్పడింది. ఖమ్మం పల్లిలో వ్యవసాయ బావి వద్ద గల ట్రాన్స్ఫార్మర్ నేలపై కూలింది. పలు గ్రామాల్లో సుమారు నాలుగు నాలుగు విద్యుత్ స్తంభాలు పడిపోయినట్టు అధికారులు తెలిపారు. విద్యుత్తు సౌకర్యం మెరుగుపరచడం కోసం రాత్రి రెండు వరకు అధికారులు ఏఈ సత్యం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టి సరఫరా మెరుగుపరిచారు. మండలంలోని కొండపాక, బందారం తదితర గ్రామాల్లో తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు అధికారులు కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు. హమాలీల కొరత లేకుండా లారీలను వెంట వెంటనే పంపించి ధాన్యం తరలించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అధికారులను కోరారు. రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటున్నామని తెలిపాడు. వెంటనే దాన్యం తూకం చేసి పంపించే ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సై శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# రైతులకు అండగా ప్రభుత్వం

**- సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ**





**పరిగి, మే 27 (ప్రజాజ్యోతి) :** పూడూరు మండలం మన్నెగూడలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చిరొట్టె సాగు ద్వారా భూమి సారవంతం పెరిగి రైతులకు అధిక దిగుబడులు లభిస్తాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఐకెపి వివో ఎలా సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి పత్రం



**మోమిన్ పేట మే 27 (ప్రజా జ్యోతి) :** ఐకెపి వివోఎలా సమస్యలను వెంటనే పరిష్కరించారు మండల వివోఏలు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు బుధవారం మహిళా సమైక్య కార్యాలయ ఆవరణలో ఐకెపి వివో ఏలు పదవరోజు సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా మండల వివో ఎలా సంఘం అధ్యక్షురాలు పవిత్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సంఘాల బలోపేతానికి ఏపీ కొనుగోలు కేంద్రాల నిర్వహణకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న తమను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న కనీస సమస్యలను పరిష్కరించకుండా కేవలం మాటలతోనే కాలం వెళ్లాదిస్తున్నారని దయ బట్టారు వివోఏలకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఎలా మండల వివో ఎలు మల్లేశం, పోచమ్మ, రేష్మ శశికళ, రిబికా మమత తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులకు మే 31 చివరి గడువు

**వికారాబాద్ ప్రతినిధి మే 27(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ తోపాటు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణకు మే 31, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వై.మాధవ రెడ్డి తెలిపారు. జిల్లాలోని బీసీ, ఈబీసీ విద్యార్థులు, పోస్టుమెట్రిక్ కోర్సులు అభ్యసిస్తున్న రెన్యువల్, ఫ్రెష్ అభ్యర్థులు తమ వివరాలను ఈపాస్ వెబ్సైట్లో గడువు తేదీ లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు తమ విద్యార్థుల వివరాలను ఈపాస్ పోర్టల్లో నమోదు చేయించేందుకు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు.

# కేర్లో వాల్వ్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్స విజయవంతం



**హైదరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీలో 84 ఏళ్ల అనంతపూర్కు చెందిన సుబ్బరత్నమ్మకు విజయవంతంగా మినిమల్లీ ఇన్వేసివ్ మైట్రల్ వాల్వ్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. తీవ్రమైన గుండె సమస్యలు, పల్మనరీ హైపర్టెన్షన్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆమెకు ఇతర ఆసుపత్రులు ప్రమాదం ఎక్కువగా ఉందని చెప్పగా, కేర్ వైద్యులు చికిత్స చేసి కొద్ది రోజుల్లోనే నడిచే స్థితికి తీసుకు వచ్చారు. శస్త్ర చికిత్సను సీనియర్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రవిరాజు చికుల్లపల్లి నేతృత్వంలో నిర్వహించగా, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆధునిక మినిమల్లీ ఇన్వేసివ్ గుండె చికిత్సలు వృద్ధులకు కొత్త ఆశగా మారుతున్నాయని తెలిపారు.

# న్యూ మారుతి నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన కాలనీ ప్రతినిధులు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** న్యూ మారుతి నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కాలనీ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్ నంబర్లు 3, 4, 5, 6, 9 మరియు 12వ ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పలుచోట్ల అధిక సామర్థ్యం గల డ్రైనేజీ పైప్లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు నిరంకి రవి, సెక్రటరీ తాళ్లపల్లి ప్రభాకర్, ట్రెజరర్ శ్రీనివాస్ కృష్ణ, ఉపాధ్యక్షుడు రవి కేశవ, కార్యనిర్వాహక కార్యదర్శి శంకర్, అడ్వైజర్ సత్తయ్య, కార్యవర్గ సభ్యుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద నిలువెత్తు నిర్లక్ష్యం





- అకాల వర్షంతో తడిసి పోయిన వరి ధాన్యం
- తూకం చేసిన ధాన్యం తరలించే దెలా!
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- గోనూర్లో తడిసిన వరి ధాన్యం చూపిస్తున్న రైతు

**తాండూరు మే 27 ప్రజా జ్యోతి :** రైతుల వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఆరబెట్టిన వరి ధాన్యం అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం అన్నదాతలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడం, ఆరబెట్టిన వరి ధాన్యం వర్షం నీటితో తడిసి పోవడంతో రైతులు అపార నష్టాలను ఎదుర్కొంటున్నారు. తాండూరు మండలం గోనూర్, చెంగోల్, తదితర గ్రామాల్లో అరబెట్టిన ధాన్యం తడవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో నిల్వ చేసిన ధాన్యం బస్తాలు తడిసి ముద్దైపోయాయి.

రోజుల తరబడి తూకం కోసం వేచి చూడాల్సి రావడం వల్ల సమయం, శ్రమ వృథా అవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్లు తడిసిపోవడం వల్ల వాటి రంగు మారి, నాణ్యత దెబ్బతింటుందని మిల్లులకు చేరిన తర్వాత తేమ శాతం ఎక్కువని చెప్పి క్వింటాలుకు మూడు కిలోల తరుగు తీయడంతో రైతులు మరింత ఆర్థికంగా నష్టపోతున్నామని చెబుతున్నారు. కల్లాల వద్ద ఆరబోసిన ధాన్యం వర్షానికి తడవడంతో తేమశాతం తగ్గేవరకు మళ్లీ ఆరబెట్టాలని సూచనలు కొనుగోలు ద్వారా వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద గోనె సంచులు సరిపడా లభించక పోవడం కూడ ఓ విదంగా ఇబ్బందిగా మారిందనే చెప్పాలి. ప్లాస్టిక్ కవర్లు సరైనన్ని లేకపోవడంతో అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడుకోలేకపోతున్నారు.

అకాల వర్షాల వల్ల ధాన్యం నేలపాలై, మద్దతు ధర దక్కక పోవడం అన్నదాతలు అప్పుల పాలవుతున్నారు. ధాన్యం తడిసిన ఇబ్బందుల్లో ఉన్న రైతులకు ప్రభుత్వాలు, వ్యవసాయ అధికారులు అండగా నిలవాలని, ఎలాంటి షరతులు, కోతలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# బస్ డిపోను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

- 32 రూట్లలో ఆర్టీసీ సేవలు - అంతరాష్ట్ర సర్వీసులు సైతం నడుపుతున్నాం
- నిత్యం 35 వేల కిలోమీటర్ల ప్రయాణం - మహాలక్ష్మి పథకంతో 20 వేల మంది మహిళలకు ఉచిత ప్రయాణం
- త్వరలోనే నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తాం - గత రెండు సంవత్సరాలుగా 10 శాతం మేరకు ఆదాయాన్ని పెంచాం
- 16 ప్లాట్ఫారాలు అందుబాటులో ఉన్నాయి - మహబూబ్నగర్, చించోలి ప్లాట్ఫారాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం
- తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్



**తాండూరు మే 26 ప్రజా జ్యోతి :** తాండూరు ఆర్టీసీ బస్ డిపోను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని డిపో మేనేజర్ సురేష్ చెప్పారు. ప్రస్తుతం తాండూరు బస్ డిపోలో ప్రభుత్వం ద్వారా 68 ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండగా ప్రైవేట్ కు చెందిన మరో 32 బస్సులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఇట్టి బస్సులు రోజు 32 రూట్లలో ప్రయాణికులను వారి గమ్యస్తానాలకు చేర్చేందుకు ఆర్టీసీ సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. అంతే కాకుండా తాండూరు బస్ స్టేషన్ నుండి అంతరాష్ట్ర సర్వీసులు సుకుమా(చతిస్గడ్, జగల్పూర్(మధ్యప్రదేశ్) సమీప కర్ణాటక రాష్ట్రానికి సైతం ఆర్టీసీ సేవలు అందించేందుకు బస్సులు నడుపుతున్నారు. దీంతో నిత్యం 35 వేల కిలోమీటర్ల మేరకు బస్సు సర్వీసులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంతో ద్వారా కూడ 20 వేల మంది మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. ఆర్టిసిని మరింత అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రస్తుతం ఉన్న ఖాళీ స్థలంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో త్వరలోనే నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా నెలకు రూ 4లక్షల మేరకు ఆదాయం వస్తుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా తాండూరు ఆర్టీసీకి 10 శాతం మేరకు ఆదాయాన్ని పెంచామన్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం 16 ప్లాట్ఫారాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే మహబూబ్నగర్, చించోలి తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులను నిలిపే ప్లాట్ఫారాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామన్నారు. నిత్యం వేలాది మంది ప్రాణికులను వివిధ ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ సేవలు అందిస్తుంది అన్నారు. 20 వేలకు పైగా మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణించగా, 12వేల మంది ఇతర ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్నారన్నారు. దీంతో రోజుకు రూ 16 లక్షల నుండి రూ 18 లక్షల మేరకు ఆదాయం వస్తుంది అన్నారు. రానున్న రోజులలో అవసరానికి తగ్గట్టుగా మరిన్ని రూట్లను పెంచడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# మారేడ్పల్లి డబుల్ బెడ్రూం ప్రాంగణాన్ని నెంబర్-1 మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ - అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన








**బోయిన్ పల్లి, మే 27 (ప్రజాజ్యోతి) :** మారేడ్పల్లి డబుల్ బెడ్రూం ప్రాంగణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నెంబర్-1 మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రాంగణంలో విస్తృతంగా పర్యటించి స్థానిక సమస్యలను స్వయంగా పరిశీలించారు. ప్రాంగణంలోని ఇళ్లకు వెళ్లి బస్తీ వాసులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలు, అవసరాలు, మౌలిక సదుపాయాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, ఓపెన్ జిమ్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండదని, అవసరమైన నిధులు తీసుకురావడం తన బాధ్యత అని పేర్కొంటూ అధికారులు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, బోర్లు, డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో మెరుగుపరచి కాలనీని ఆదర్శవంతమైన ప్రాంగణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ డీసీ డాకూ నాయక్, ఏఈ వరుణ్ దేవ్, పీవో సుధాకర్, ఎమ్మార్వో అసదుల్లా ఖాన్తో పాటు కాంగ్రెస్ నాయకులు నాగేష్ యాదవ్, వైష్ణవి యాదవ్, సంతోష్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, శ్యాం సుందర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీపై ప్రత్యేక దాడులు బార్ల నిర్వాహణపై స్పెషల్ ఫోకస్






- కెమికల్ తయారీ కంపెనీల తనిఖీలు
- గంజాయి..డ్రగ్స్ నాన్డ్యూటి పెయిడ్ లిక్కర్ పై నిఘా

**శేరిలింగంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి) :** సమిష్టి పని తీరుతో మంచి ఫలితాలు అందిస్తాయి.ఎక్సైజ్ శాఖ,ఎస్టీఎఫ్,డీటీఎఫ్, ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు,డీసీఏ డ్రగ్ కంట్రోల్ ఆథారిటి కలిసి సంయుక్తంగా దాడులు మంచి ఫలితాలనిచ్చాయి.ఎక్సైజ్ రెవెన్యూ కార్యదర్శి రఘునందన్రావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డిప్యూటి కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు ఈఎస్లతో ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించడం,ఎక్సైజ్ శాఖకు కొత్తగా వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి టాస్క్ఫోర్స్ టీమ్లతో ప్రత్యేక సమీక్షా నిర్వహించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపాలనే అదేశాలు,వీటికి తోడు ఎక్సైజ్ రెవెన్యూకు విఘాతం కల్పిస్తున్న నేరాలపై ఉన్నతాధికారులు సమీక్షాలు నిర్వహించారు.ఈ సమావేశాలు, ఉన్నతాధి కారుల అదేశాలతో ఎక్సైజ్ స్టేషన్లు, ఎస్టీఎఫ్,ఎన్ఫోర్స్ మెంట్ టీమ్లు, డీటీఎఫ్ టీమ్లు ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ డైరెక్టర్ కమిషనర్ అంజన్ రావు పర్యవేక్షణలో ముప్పేట దాడులు, ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

**నాటుసారా తయారీపై ప్రత్యేక దాడులు.. :** నాటుసారాపై ఈ నెలలో ప్రత్యేక ఫోకస్ చేశారు. చాల జిల్లాల్లో నాటుసారా తయారీ అమ్మకాలు, రవాణ లేవు.కొన్ని జిల్లాల్లో మాత్రం అక్కడక్కడ తండాలు,ఇతర మారుమూల ప్రాంతాల్లో తయారవుతున్న నాటుసారాను అరికట్టడానికి ఎక్సైజ్ స్టేషన్లతోపాటు స్థానికి ఎన్ఫోర్స్మెంట్, డీటీఎఫ్ టీమ్లతోపాటు ఈ సారి ప్రత్యేకంగా ఎస్టీఎఫ్ టీమ్లు రంగంలోకి దాడులలను ముమ్మరం చేశారు.నాటుసారా ప్రధానంగా మహబూబ్నగర్,అదిలాబాద్, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిదాడులు నిర్వహించారు.మరికొన్ని ప్రాంతాల్లో తయారవుతున్న నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు.గత 20 రోజుల్లో 1218 కేసులు నాటుసారా తయారీదారులపై,రవాణ, అమ్మకందార్లపై కేసులు నమోదు చేశారు.4643 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 69,220 బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. 45,994 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంయుక్తదాడులు. సింథటిక్ డ్రగ్స్ తయారీ,మత్తును కలిగించే ఇంజక్షన్లు,కల్తీ కల్లు తయారీకి వినియోగించే ఆల్ఫ్రోజోలం,వీటితో పాటు ప్రమాదకరమైన పెయింటనిల్, మేఫెడ్రోన్ మందుల తయారీ, వినియోగం, అమ్మకాలపై పరిశీలనకు డీసీఏ నుంచి డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఎస్టీఎఫ్ టీమ్ లీడర్లు కలిసి పలు ఫార్మ అండ్ కెమికల్ కంపెనీల్లో అకస్మీకంగా తనిఖీలు నిర్వహించారు. సుమారు 15 కంపెనీల్లో అడుగడుగన తనిఖీలు నిర్వహించారు.కెమికల్ కంపెనీల్లోను,మత్తు మందులను అమ్మకాలు జరిపే కంపెనీల్లో ప్రత్యేక తనిఖీలు గుబుల్ పుట్టించాయి.

**బార్లపై ప్రత్యేక తనిఖీలు..:** హైదారబాద్,రంగారెడ్డి ప్రాంతాల్లో ఎక్కువగా బార్లు ఉన్నాయి.ఈ బార్లు నిబంధలకు విరుద్దంగా నిర్వహిస్తున్నారనే ఫిర్యాదుల మేరకు ఎస్టీఎఫ్ టీమ్లు ఈ నెల 12 నుంచి దాడులు నిర్వహించి 47 బార్లపై తనిఖీలు నిర్వహించారు.ఫిర్యాదుల మేరకు వారిపై పలు రకాల చర్యలకు నివేదికలు ఇచ్చారు.మరోపక్క నిత్యం ఎస్టీఎఫ్, డీటీఎఫ్, ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు తమ దాడుల్లో భాగంగా ఢిల్లీ, గోవా,హర్యానా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చె ఎన్డీపీఎల్ నాన్డ్యూటిపెయిడ్ లిక్కర్,డిఫెన్స్ లిక్కర్,మిక్సింగ్ లిక్కర్ను తనిఖీలు చేపట్టారు.ఈ దాడుల్లో 556.02 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.మద్యంతోపాటు 244 కేజీల గంజాయిని,ఎండీఎంఎ,ఇతర డ్రగ్స్ను పట్టుకున్నారు.

# మళ్లీ గంజాయితో పట్టుబడ్డ వ్యక్తికి ఏడాది జైలు



**వికారాబాద్ ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి) :** ఎండు గంజాయితో పట్టుబడిన వ్యక్తికి ఒక ఏడాది జైలు శిక్ష విధించిన సంఘటన వికారా బాద్ ఎక్సైజ్ పరిధిలో చోటు చేసుకుంది. వికారాబాద్ ఎక్సైజ్ సిఐ రాఘవీనా తెలి పిన వివరాలు ప్రకారం.. నవాబ్ పేట్ మండలానికి చెందిన చంద్రమౌళి (50) గంజాయి కేసులో మళ్లీ పట్టుబడి జైలు శిక్షకు గురయ్యాడు. 2025 మే 26న వికారాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఎండు గంజాయితో ఎక్సైజ్ పోలీసులు అతన్ని పట్టుకున్నారు. ఆ సమయంలో తహసీల్దార్ రూ.1 లక్ష జరిమానా లేదా రెండేళ్ల బైండోవర్ విధించారు. అయితే 2026 జనవరి 1న నవపేట్ గ్రామంలో మళ్లీ గంజాయితో చంద్రమౌళి పోలీసులకు చిక్కాడు. దీంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించారు. తహసీల్దార్ వారం రోజుల్లో జరిమానా చెల్లించాలని నోటీసులు ఇచ్చినా, చెల్లించలేదు. అందువల్ల చంద్రమౌళికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు. జైలులో ఉన్న అతనికి ఈ విషయంపై నోటీసులు అందజేశారు.

# వికారాబాద్లో జాబ్ మేళా - మే 29న నిర్వహణ




**వికారాబాద్ ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ ప్రభుత్వ ఏ.టి.సి,ఐ.టి.ఐలో ఈ నెల 29వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఆర్. నరేంద్ర బాబు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీసీ లిమిటెడ్, కేఎల్ గ్రూప్, మహేంద్ర అండ్ మహేంద్ర (జహీరాబాద్), గ్యాంట్రిక్స్ తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. ఎస్ఎస్సి, ఐటీఐ, డిప్లొమా తో పాటు డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9177472488 నంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు.

# క్రమశిక్షణ సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలం

- మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ
- తిరుపతిలో రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్ ప్రారంభం




**శేరిలింగంపల్లి,మే 27 (ప్రజాజ్యోతి):** క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలమని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.దేశంలో ఐఐటీ-జేఈఈ,నీట్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న రెసోనెన్స్ విద్యాసంస్థలు తిరుపతిలోని ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న హోటల్ ఇష్టా వేదికగా రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్'ను ప్రారంభించింది.మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాది నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తిరుపతిలో ఫౌండేషన్ కోచింగ్ను అందుబాటులోకి తీసుకు వస్తున్న రెసోనెన్స్ విద్యా సంస్థలను అభినందించారు.6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ఫౌండేషన్ కోర్సులు వారానికి మూడు రోజులు నిర్వహించబడతాయని,ఆఫ్లైన్, ఆన్లైన్ విధానాల్లో అందుబాటులో కలవని చెప్పారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా పద్ధతులు,నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందించడానికి రెసోనెన్స్ కట్టుబడి ఉందన్నారు.ఈ ఫౌండేషన్ సెంటర్ విద్యార్థులకు ప్రాథమికాంశాలను బలోపేతం చేసుకోవడానికి, ఐఐటీ-జేఈఈ, నీట్, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవడానికి సహాయపడుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రారంభ దశలోనే ప్రిపరేషన్ మొదలుపెట్టడం, సంపూర్ణ అవగాహనతో కూడిన అభ్యాసం, కెరీర్ ఆధారిత విద్యా ప్రణాళిక ప్రాముఖ్యతను వివరించారు. రెసోనెన్స్ విద్యాసంస్థలు, తెలంగాణ ఓ ఆంధ్రప్రదేశ్ గురించి రెసోనెన్స్ అనేది ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి ఆర్కే వర్మ 2001లో రాజస్థాన్లోని కోటాలో స్థాపించారు. ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఒక ప్రతిష్టాత్మక విద్యాసంస్థ. గత రెండు దశాబ్దాలుగా రెసోనెన్స్ 87 నగరాల్లోని 150 పైగా కేంద్రాల ద్వారా 10 లక్షల (1 మిలియన్) పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇందులో 3.3 లక్షల పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాలు, టాప్ మెడికల్ కాలేజీలలో ప్రవేశాలు పొందారు. దేశవ్యాప్తంగా ఉన్న ఈ బలమైన వారసత్వంతో, పూర్ణచంద్రరావు నర్రా దూరదృష్టితో కూడిన నాయకత్వంలో రెసోనెన్స్ 2018లో హైదరాబాద్లో ఒకే ఒక్క క్యాంపస్తో ప్రస్థానాన్ని ప్రారంభించింది.ఎంపీసీ, బైపీసీ గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. ఐఐటీ-జేఈఈ,నీట్, ఇతర పోటీ పరీక్షలకు సమగ్రమైన శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్, ఫలితాల ఆధారిత విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిరంతర విజయాలకు, విద్యా నైపుణ్యానికి రెసోనెన్స్ విద్యాసంస్థలు ఒక చిహ్నంగా మారాయి. కేవలం ఏడు సంవత్సరాలలోనే, రెసోనెన్స్ విద్యాసంస్థలకు చెందిన 6,100 పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఎయిమ్స్, ఇతర అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించారు.



## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

### వేగం పెంచాలని రైతుల ఆందోళన
### రోడ్డెక్కి నిరసన తెలిపిన రైతులు

ముస్తాబాద్, మే 27 ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు పూర్తికాకపోవ



డంతో కేంద్రాల వద్ద ధాన్యం రాశులు కుప్పలుగా పేరుకుపోయాయని తెలిపారు. రోహిణి కార్తె ప్రారంభమైనప్పటికీ కొనుగోళ్లలో వేగం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సరైన సమయంలో లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతోందని, దీంతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు వాపోయారు. ఒకవైపు ఎండలు, మరోవైపు అకాల వర్షాల భయంతో ధాన్యం తడుస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కసారి కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తే రైతుల కష్టాలు అర్థమవుతాయని అన్నారు.
ఈ సందర్భంగా రైతులు రోడ్డెక్కి నిరసన తెలుపుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గోకవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

ముస్తాబాద్, మే 27 ( ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని గోకవాడలో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో నూతన పాలకవర్గం ఈ పనులను చేపట్టింది.
సుమారు 100 మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన



వాతావరణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ బైతి దుర్గమ్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం పాలకవర్గం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిండ్ల కానుకవ్వ, గ్రామ కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, రూప, కొమ్మెట రాజు, అంతడుపుల దేవయ్య, కొమ్మెట రాజలింగం, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య-స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం ముఖ్యం

### కేంద్ర మంత్రి బండి సంజయ్


చొప్పదండి, మే 27 (ప్రజాజ్యోతి):
ఏ గ్రామం ,ఏ జిల్లా అభివృద్ధి చెందాలన్నా రవాణా సౌకర్యం ముఖ్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. చొప్పదండి మండలం ఆర్నకొండ నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు 30 కిలోమీటర్ల డబల్ రోడ్డును50 కోట్ల రూపాయలతో నిర్మించే పనికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ రోడ్డు వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని, ప్రధాని మోడీ రహదారుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు. వేలాది కోట్ల రూపాయలు రహదారుల నిర్మాణానికి, విస్తరణకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్లు, కాంగ్రెస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీకార్పొరేషన్,లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

వేములవాడ,మే,27:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు



ఈ నెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయి
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, రెండు ఫోటోలు మరియు బ్యాంక్ పాస్ బుక్ వెంట తీసుకురావాలి.
అభ్యర్థులు పైన పేర్కొన్న పత్రాల ఒరిజినల్స్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని కమిషనర్ తెలిపారు.

## వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తుంటే కొనుగోలు చేయడానికి మీకేం ఇబ్బంది?

- బాల్క సుమన్ విధ్వంసకర వ్యాఖ్యలు దుర్మార్గం
- విధ్వంసంతో డబ్బులు వసూలు చేయాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, మే 27 (ప్రజాజ్యోతి ) రాష్ట్రంలో వడ్ల కొనుగోలు చేయడానికి అవసరమైన సొమ్మంతా కేంద్రమే ఇస్తుంటే కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న ఇబ్బంది ఏమిటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అసలు వడ్లను కొంటారా? లేదా? రైతులను ఎందుకు అరిగోస పెడుతున్నారు? వడ్లు కొనుగోలు చేయడం చేతగాకపోతే అదే విషయాన్ని కేంద్రానికి చెబుతూ సీఎం లేఖ రాయండి. ఆ తరువాత జరిగే పర్యవసానాలను చూసుకుందాం''అని పేర్కొన్నారు.
బుధవారం కరీంనగర్ పర్యటనలో భాగంగా బొమ్మకల్ ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించారు. ఐకేపీ సెంటర్ కు వడ్లను తీసుకొచ్చి నెలరోజులైనా ఇంతవరకు కొనడం లేదని ఈ సందర్భంగా రైతులు వాపోయారు. తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు 3 కిలోల చొప్పున కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతగానితనం వల్లే రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అరిగోస పడుతున్నారని పేర్కొన్నారు. నెలన్నర రోజుల నుండి వడ్లను తీసుకొచ్చిన కొనుగోలు కేంద్రాల్లో ఉంచినా కొనే నాథుడే లేకుండా పోయారని మండిపడ్డారు. రైతు కష్టమంతా నీళ్లపాలవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం కన్పించడం లేదన్నారు.ఇకనైనా వడ్ల కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు . తడిసిన వడ్లకు తరుగు, తాలు, తేమ లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయాలన్నారు . సన్న, దొడ్డు వడ్లనే తేడా లేకుండా అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు 500 చొప్పున బోనస్ చెల్లించాలన్నారు.
సింగరేణి ఆఫీసులను ధ్వంసం చేయాలని, రైలు పట్టాలని కోసేయాలని, జీఎం ఆఫీసు తగలబెట్టాలంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెప్పడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.విధ్వంసా



లతో డబ్బులు వసూలు చేయాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యంగా కన్పిస్తోందన్నారు .

## రెండు రోజుల్లో ధాన్యం కొనకపోతే అధికారుల ఇండ్ల ఎదుట పోస్తాం

కరీంనగర్ బ్యూరో, మే 27( ప్రజాజ్యోతి ) గంగుల కమలాకర్ రైతుల సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. కరీంనగర్ నియోజకవర్గంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని రెండు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేయకపోతే, ఆ ధాన్యాన్ని జిల్లా అధికారుల ఇండ్ల ఎదుట పోస్తామని స్పష్టం చేశారు. నేడు కరీంనగర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన గంగుల కమలాకర్, ముందుగా రూరల్ మండలం నగునూరులోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఎమ్మెల్యేకు వివరించారు. నెలన్నర రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కాకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. రైతుల పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే గంగుల వెంటనే జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, ఏఎంసీలోని గోదాం నెంబర్-7ను ధాన్యం నిల్వ కోసం కేటాయించాలని కోరారు. అలాగే సివిల్ సప్లై అధికారులను కొనుగోలు కేంద్రానికి రప్పించి సమస్యలపై ఆరా తీశారు. హమాలీలు, లారీలు కొరతగా ఉన్నాయని అధికారులు తెలపడంతో గ్రామంలోని ట్రాక్టర్లను రవాణా కోసం వినియోగించేందుకు చర్యలు చేపట్టారు. హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యం తరలింపునకు



చర్యలు తీసుకున్నారు.అనంతరం రూరల్ మండలం చేగుర్తి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన గంగుల కమలాకర్ అక్కడ తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు తమ ధాన్యం పూర్తిగా తడిచిపోయిందని, తాము తీవ్ర నిరాశలో ఉన్నామని ఎమ్మెల్యేకు వివరించారు. వారికి ధైర్యం చెప్పిన గంగుల, వెంటనే కూలీలు, ట్రాక్టర్లను సమీకరించి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా అధికారులతో చర్యలు చేపట్టించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కే. చంద్రశేఖర్ రావు పాలనలో మే 5వ తేదీలోపే కొనుగోళ్లు పూర్తి చేసి రైతులకు చెల్లింపులు చేసేవారమని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మే నెలాఖరు వచ్చినా 50 శాతం కొనుగోళ్లు కూడా పూర్తి కాలేదని విమర్శించారు. రైస్ మిల్లర్లు,
అధికారులపై ప్రభుత్వానికి నియంత్రణ లేకుండా పోయిందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతారని ముందుగానే హెచ్చరించామని, అయినా ప్రభుత్వం స్పందించలేదని గంగుల కమలాకర్ విమర్శించారు. ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే అధికారుల ఇండ్ల ఎదుటే ధాన్యం పారబోసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్శెడ్ ప్యాక్ చైర్మన్ తోట తిరుపతి, ఫ్యాక్స్ డైరెక్టర్ లక్ష్మయ్య, మహేందర్, సుంకిశాల సంపత్ రావు, రంగారెడ్డి, కోటేశ్వర్, వినయ్, అరే శ్రీకాంత్, భద్రయ్య, రామ్ రెడ్డి, నేతి రవి వర్మ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

కరీంనగర్ బ్యూరో, మే 27( ప్రజాజ్యోతి ) జిల్లాలో గురువారం జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లపై మున్సిపల్, పోలీస్, పశుసంవర్ధక శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పండుగ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్




పేర్కొన్నారు. ముఖ్యంగా స్లాటర్ హౌస్‌ల వద్ద అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.
స్లాటర్ హౌస్‌ల నుంచి వెలువడే వ్యర్థాలను నిబంధనల ప్రకారం సక్రమంగా డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆవులు, దూడల వధ పూర్తిగా నిషేధమని, దీనిపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్లాటర్ హౌస్‌ల వద్ద మున్సిపల్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు వేడుకలు నిర్వహించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ఆవులు, దూడల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో జగదీశ్వర్, జిల్లా పశువైద్యాధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక ఎంఆర్ గైడెడ్ రేడియోథెరపీ

### రేడియేషన్ అంకాలజిస్ట్ డా. భారత్ చంద్ర

రీంనగర్ టౌన్, మే 27 (ప్రజాజ్యోతి): దేశంలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అత్యాధునిక చికిత్సా విధానాల అవసరం మరింత పెరుగుతోందని రేడియేషన్ అంకాలజిస్ట్ డా. భారత్ చంద్ర తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2020లో భారతదేశంలో సుమారు 11.6 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని, 2040 నాటికి ఈ సంఖ్య 20 లక్షలకు పైగా చేరే అవకాశముందని గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ వెల్లడించినట్లు పేర్కొన్నారు.క్యాన్సర్ చికిత్సలో రేడియోథెరపీ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. అధిక శక్తి కిరణాల ద్వారా క్యాన్సర్ కణాలను నాశనం చేయడం, ట్యూమర్ పెరుగుదలను నియంత్రించడం ఈ విధానం ప్రధాన లక్ష్యమన్నారు. శస్త్రచికిత్సకు ముందు ట్యూమర్ పరిమాణాన్ని తగ్గించడం, శస్త్రచికిత్స అనంతరం మిగిలిన కణాలను తొలగించడం, చివరి దశ రోగులకు ఉపశమనం కల్పించడం వంటి ప్రయోజనాలు రేడియోథెరపీ ద్వారా లభిస్తున్నాయని వివరించారు.
ఈ నేపథ్యంలో యశోద హాస్పిటల్స్ దేశంలో తొలిసారిగా అత్యాధునిక ఎంఆర్ గైడెడ్ రేడియోథెరపీ సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. స్వీడన్‌కు చెందిన ఎలెక్టా సంస్థ రూపొందించిన "ఎలెక్టా యూనిటీ ఎంఆర్ లైనాక్" వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్ మరియు ఖచ్చితమైన రేడియేషన్ చికిత్సను సమన్వయం చేసిన ఈ సాంకేతికత ద్వారా చికిత్స సమయంలోనే ట్యూమర్‌ను ప్రత్యక్షంగా గమనిస్తూ రేడియేషన్ అందించవచ్చని చెప్పారు.రియల్ టైమ్ ఎంఆర్ఐ చిత్రాల ఆధారంగా ట్యూమర్ స్థానాన్ని నిరంతరం పరిశీలించడం వల్ల ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టం తగ్గుతుందని డా. భారత్ చంద్ర పేర్కొన్నారు. కృత్రిమ మేధ ఆధారిత అడాప్టివ్ ట్రీట్మెంట్ ప్లానింగ్ సహాయంతో రోగి శరీర నిర్మాణంలో వచ్చే మార్పులకు




అనుగుణంగా చికిత్సను సవరించవచ్చని తెలిపారు. దీంతో దుష్ప్రభావాలు తగ్గడమే కాకుండా అవసరమైన చోట అధిక మోతాదులో రేడియేషన్‌ను సురక్షితంగా అందించే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రత్యేకంగా ప్రోస్టేట్, కాలేయం, ప్యాంక్రియాస్, మెదడు మరియు జీర్ణాశయ క్యాన్సర్ చికిత్సలో ఈ సాంకేతికత ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వైద్యులు తెలిపారు. "స్టీరియోటాక్టిక్ ఎంఆర్ గైడెడ్ అడాప్టివ్ రేడియోథెరపీ" విధానం ద్వారా అత్యల్ప దుష్ప్రభావాలతో అత్యధిక ఖచ్చితత్వం కలిగిన చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు. అధునాతన ఎంఆర్ఐ బయోమార్కర్ సాంకేతికత సహాయంతో ట్యూమర్ స్వభావాన్ని మరింత స్పష్టంగా గుర్తించే అవకాశం కూడా ఉందన్నారు.అత్యాధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా యశోద హాస్పిటల్స్ క్యాన్సర్ రోగులకు మరింత నాణ్యమైన చికిత్స అందించేందుకు తమ కట్టుబాటును మరోసారి చాటిచెప్పిందని వైద్య నిపుణులు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులకు సత్కారం

చొప్పదండి ,మే 27 ( ప్రజాజ్యోతి):
గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్ ,చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజాంపురం చందు లను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి బుధవారం చొప్పదండి మండలం ఆర్నకొండలో సత్కరించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలవాలని సూచిస్తూ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం పేట సర్పంచ్ దారం ఆది రెడ్డి,మల్యాల ఫాక్స్ చైర్మన్ ముత్యాల రాంలింగా రెడ్డి,బల్వంత పూర్ సర్పంచ్ కరుణ గణేష్,దేశరాజ్పల్లి సర్పంచ్ కోల రమేష్,చొప్పదండి మునిసిపల్ వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గుంటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

### రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య


పెద్దపల్లి ప్రతినిధి, మే -27 ప్రజా జ్యోతి;
జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా



హాజరు కావాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల వేదిక , కూర్చోవడానికి ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ఆర్ &బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని ఆర్డీఓ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 29 సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏ సి పి.జి. కృష్ణ ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సి విభాగం సూపరింటెండెంట్ కుమారస్వామి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ తాసిల్దార్ రాజయ్య, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు జాప్యంపై బీజేపీ ఆందోళన.. ముస్తాబాద్‌లో ఎంఆర్వో కార్యాలయం ముట్టడి

ముస్తాబాద్, మే 27 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండలంలో వడ్ల కొనుగోలు జాప్యంపై బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. బీజేపీ రాష్ట్ర పార్టీ చేపట్టిన రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎంఆర్వో కార్యాలయాన్ని ముట్టడించారు. విషయం ముందుగానే తెలుసుకున్న పోలీసులు భారీగా



మోహరించి, కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని పరిస్థితిని శాంతింపజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వరి కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నిన్న కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే లిఫ్టింగ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్, చిగురు వెంకన్న, వేణుగోపాల్, వరి వెంకటేష్, మిస్ సంజీవ్, దీటి సత్యం, సాయి, కట్ల అజయ్, బట్టు దీప, కటకం మహేష్, గంగాడి బుచ్చిరెడ్డి, శశి, అజయ్, ధను, నిఖిల్, భగత్, నవీన్, వినయ్, రాజు, ఎల్లం తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి, చిన్నపిల్లల ఆరాధ్య దైవం

- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్
- సేవా పథంలో సరికొత్త అధ్యాయం చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



వైద్య రంగంలో తలమానికంగా నిలుస్తూ, భక్తి మార్గంలో నడుస్తూ,యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ పీడియాట్రీషియన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ సమాజంలో అందరితో మమేకమై ఒక విశిష్టమైన గుర్తింపును సంపాదించుకున్నారు. ఆయన సారథ్యంలో నడుస్తున్న చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నేడు నిరుపేద కుటుంబాలకు ఒక కొండంత అండగా మారింది. పైసా ఖర్చుకు వెనుకాడే పేదవారికి సైతం కార్పొరేట్ స్థాయి ఉచిత మరియు తక్కువ ఖర్చుతో కూడిన వైద్య సేవలు అందిస్తూ, ఆయన ఈ ప్రాంతంలో ఒక అపర ధన్వంతరిగా నిలిచారు. వైద్య వృత్తిని కేవలం వ్యాపారంగా చూడకుండా, మానవ సేవయే మాధవ సేవ అనే సంకల్పంతో డాక్టర్ ప్రదీప్ కుమార్ ముందుకు సాగుతున్నారు. చిన్నపిల్లల వైద్యంలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం,చిన్నారుల పట్ల ఆయన చూపించే అమితమైన ప్రేమ కారణంగా ఆయనను ఈ ప్రాంత ప్రజలు "చిన్నపిల్లల ఆరాధ్య దైవం" అని పిలుచుకుంటారు. ఎంతటి క్లిష్టమైన ఆరోగ్య సమస్యతో హాస్పిటల్‌కు వచ్చినప్పటికీ,ఆయన ఇచ్చే భరోసా, అందించే తిరుగులేని వైద్యం రోగుల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. డాక్టర్ ప్రదీప్ కుమార్ కేవలం హాస్పిటల్‌కే పరిమితం కాకుండా,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. అనేక దేవాలయాల అభివృద్ధికి, భక్తి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ భక్తిరంగంలోనూ ప్రత్యేక ముద్ర వేశారు. అలాగే నేటి యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా,దేశ నిర్మాణంలో భాగస్వాములను చేసేందుకు నిరంతరం యువతతో మమేకమవుతూ దిశా నిర్దేశం చేస్తున్నారు. క్రీడలు, విద్యా రంగాల్లో ప్రతిభ ఉన్న పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకుంటూ యువతకు రోల్ మోడల్‌గా నిలిచారు. చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఆయన అందిస్తున్న అత్యుత్తమ వైద్య సేవలు, ఉచిత వైద్య శిబిరాలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు ఎందరో ప్రాణాలను కాపాడాయి. వైద్యంలో తిరుగులేని వైద్యుడు" అనే కీర్తిని సొంతం చేసుకున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కార్యక్రమాలు ఇలాగే నిరంతరం కొనసాగాలని జిల్లా ప్రజలు, యువత, పలువురు ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

### మాజీ ప్రధాని వర్ధంతి

# వేడుకల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి మే27(ప్రజా జ్యోతి)**



స్వర్గీయ మాజీ ప్రధాని, పండిట్ జవహర్లాల్ నెహ్రూ 62వ వర్ధంతి వేడుకలను ఖమ్మం డిసిసి కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి వేడుకలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. వారి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు చాచాను నెహ్రూ చేసిన సేవలు భారతదేశానికి ఎనలేనివన, ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### విద్యాభివృద్ధికి ప్రోత్సాహం

# అభినందనీయం కమల్ పాషా

– లైన్స్ క్లబ్ సేవలు అమోఘం

**సత్తుపల్లి మే27(ప్రజా జ్యోతి)**





సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం రోజురోజుకీ ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో బుధవారం అల్పాహారంతో పాటు, పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా హాజరై, నిరుపేదలకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిళ్లను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు అమోఘమని, చదువుకునే విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వడం అభినందనీయమని, వారి సేవలను కొనియాడారు. ముందు ముందు మరింత సేవలు చేసి,అందరికి ఆదర్శంగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు గోగడ రవి, మందపాటి ప్రభాకర్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కలకలం రేపుతున్న క్షుద్రపూజలు

**నేలకొండపల్లి, మే 27 ప్రజా జ్యోతి :**



ఆస్తి తగాదాలు.. వ్యక్తిగత కక్షలతో పోలీస్ స్టేషన్లు. కోర్టు మెట్లు ఎక్కడం కామన్.. కానీ ట్రెండు మారింది క్షుద్ర పూజలు జరిపి శత్రు వినాశనాన్ని కోరుకోవడం ఇప్పుడు లేటెస్ట్ ట్రెండ్ గా మారింది. ఖమ్మం జిల్లాలో రోజుకోచోట క్షుద్ర పూజలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నేలకొండపల్లి మండలంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం తండా కు చెందిన తేజావత్ గిరిబాబు అనే వ్యక్తి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు



- గగుర్పాటుకు గురి చేస్తున్న దృశ్యాలు!
- భయాందోళనలో కుటుంబ సభ్యులు
- పోలీసులకు ఫిర్యాదు

నిర్వహించారు. తెల్లవారి లేచి చూసేసరికి ఇంటి ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, కోడిగుడ్లు ఉండడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. విషయాన్ని గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి దృష్టికి తీసుకెళ్లాడు. తమ గ్రామానికి తేజ వత్తు పార్వతి మహిళ కూసుమంచి మండలంకు చెందిన మరో వ్యక్తి తో కలిసి క్షుద్ర పూజలు నిర్వహించినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ వ్యక్తి ఎవరా అని పోలీసులు తీస్తున్నారు. రోజుకో చోటా క్షుద్రపూజలు ఈ ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. క్షుద్ర పూజలు చేసే వారిపై కటిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### రాబోయే విద్యా సంవత్సరానికి

# గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- గురుకుల పాఠశాలల్లో ప్రతి సీటు భర్తీ కావాలి
- నిర్లక్ష్యానికి తావులేదు
- సీట్లు భర్తీ కాని పాఠశాలలపై ప్రత్యేక అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలి
- ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించాలి
- వైద్యులు ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలి
- పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు సకాలంలో అందించాలి
- గురుకుల స్వంత భవనాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలి
- గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రాంతీయ సమన్వయకర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ పనుల బిల్లుల చెల్లింపులకు డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థ లకు ఉచిత విద్యుత్ అందుతున్న నేపథ్యంలో స్వంత భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ఎస్ఈ, ఎన్పిడిసిఎల్ శ్రీనివాస్,విద్యా శాఖ సంబంధిత అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇష్టానుసారంగా షాపులను కేటాయించారా?

- అసలు వ్యాపారమే చేయని వారికి షాపులా!
- ఏళ్ల తరబడి షాపులు నడుపుకునే వారికి మొండి చేయి!
- ఇదెక్కడి తీరంటూ ప్రశ్నలు
- 51వ నెంబర్ షాపు కేటాయింపుపై పలు అనుమానాలు!
- అధికారులకు తెలిసి జరిగిందా.. తెలియదా
- మరోమారు పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలంటున్న అర్హులు
- పాత మార్కెట్‌లో వ్యాపారాలు చేసే వారికి న్యాయం చేయరూ
- అధికారులు జర దృష్టి సారించరూ!



**ఇల్లందు, మే 27, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపల్ పరిధిలో కొన్ని ఏళ్ల నుంచి పాత కూరగాయల మార్కెట్ లో వ్యాపారం చేసుకుంటున్న వారికి అన్యాయం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. పాత మార్కెట్ లో వ్యాపారం చేసే వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని అధికారులు చెప్పిన కానీ అది పూర్తి స్థాయిలో ఆచరణకు సాధ్యమవ్వలేదనే ఆరోపణలు లేకపోలేదు. రూ. కోట్లతో నూతనంగా మోడల్ మార్కెట్ ను నిర్మించి ఏళ్ల గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క షాపు కేటాయించలేదు. పలు దఫాలుగా వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసిన కానీ షాపుల కేటాయింపు ఓ కొలిక్కి రాలేదు. గతంలో పాత మార్కెట్ లో వ్యాపారాలు చేసే వారికి మాత్రమే మోడల్ మార్కెట్ లో షాపులను కేటాయిస్తామని అధికారులు సూచించగా, కొందరికి మూడు నుంచి నాలుగు షాపులు కావాలని అడగడంతో ఇంత కాలం జాప్యం జరిగిందని కొందరు వ్యాపారులు గుసగుసలాడుకుంటున్నారు. మరి ముఖ్యంగా గత కొన్ని రోజుల క్రితం మోడల్ మార్కెట్ లో కేటాయించిన షాపులలో అసలు ఎలాంటి వ్యాపారం చేయని వారికి షాపును కేటాయించాలని, ఇదెక్కడి న్యాయం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రదానంగా మోడల్ మార్కెట్ లో 51వ నెంబర్ షాపు కేటాయించిన వ్యక్తి అసలు ఎలాంటి వ్యాపారం చేయరని, కొందరు చక్రం తిప్పి ప్రోత్బలం వల్లనే ఆ 51వ నెంబర్ షాపు కేటాయించినట్లు విమర్శలు ఉన్నాయి. అసలు ఎలాంటి వ్యాపారం చేయని వారికి ఎలా షాపును కేటాయించారని, ఇదెక్కడి తీరని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నారు. అసలు 51వ నెంబర్ షాపు కేటాయించిన వ్యక్తి అసలు వ్యాపారి కాదని అధికారులకు తెలుసా.. లేక తెలియకుండా జరిగిందా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ చూపి పూర్తి స్థాయిలో పరిశీలన చేసి ఎలాంటి వ్యాపారం చేయకున్న 51వ షాపు కేటాయించిన దానిని రద్దు చేసి పాత మార్కెట్ లో వ్యాపారం చేసే వారికి న్యాయం చేయాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.





**పారదర్శకంగానే షాపులను కేటాయించాం: చింత శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, ఇల్లందు**

ఇల్లందు నూతన మోడల్ మార్కెట్ లో షాపులను పారదర్శకంగానే కేటాయించాం. మార్కెట్ వద్ద కొన్ని షెడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. అవి పూర్తి అయ్యాక కొత్తిమీర, నిమ్మకాయలు విక్రయించే వారికి కేటాయించడం జరుగుతుంది. షాపులు కావాల్సిన వారు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలి. మోడల్ మార్కెట్ లో అనర్హులకు షాపు కేటాయించినట్లు జరిగితే విచారణ నిర్వహించి, ఆ షాపును రద్దు చేస్తాం.

### హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్

# వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసిన హైడ్రాలిక్, ఎలక్ట్రో – మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహనాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు . కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.





# సులానగర్‌లో వడదెబ్బకు వ్యక్తి మృతి

**టేకులపల్లి,మే27,ప్రజాజ్యోతి:**

వడదెబ్బ తగలడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన టేకులపల్లి మండల పరిధి సులానగర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.



స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సులానగర్ గ్రామానికి చెందిన సూరేపల్లి జయంరామయ్య (62) వడదెబ్బకు గురి కావడంతో మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకుని ఇంటికి వచ్చాడు. అదే రోజు సాయంత్రం వాంతులు, విరోచనాలు అధికంగా కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి మరల వెళ్లి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

జిన్నారం/ప్రజాజ్యోతి:
పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతి గూడెం, వావిలాల, గడ్డ పోతారం, అల్లి నగర్, కిస్టాయపల్లి, ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో







చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం.

## రణరంగంగా మారిన గాంధీభవన్

మొదటిపేజీ తరువాయి..

అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ ఆల్ హాజీల్ర మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది.

# 10 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న వండర్లా హైదరాబాద్

- 68 లక్షలకు పైగా సందర్శకులు, 13 కోట్ల రైడ్ అనుభవాల మైలురాయి
- ఒక దశాబ్ద కాలపు భారీ వృద్ధి, నగరమంతటా విశేష గుర్తింపు
- ఈ మైలురాయిని పురస్కరించుకుని ప్రత్యేక వార్షికోత్సవ ఆఫర్లు

శేరిలింగంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):
విశాలమైన వినోద ప్రపంచాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తూ,ఈ ప్రాంతంలోనే అత్యంత కీలకమైన ఆహ్లాద వేదికగా ఎదిగిన వండర్లా హైదరాబాద్ 10వ వార్షికోత్సవాన్ని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఘనంగా వేడుక చేస్తోంది. ఒక దశాబ్ద కాలపు ఈ విజయవంతమైన ప్రయాణాన్ని సంస్థ సగర్వంగా చాటుతోంది.2016లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ పార్క్ 68 లక్షల మందికి పైగా సందర్శకులను ఆకర్షించింది.
ల్యాండ్, వాటర్ రైడ్ల కలయికతో ఇక్కడి ఆకర్షణల ద్వారా 13.6 కోట్లకు పైగా రైడ్ అనుభవాలను అందించింది.వేసవి సీజన్ వేడుకల్లో భాగంగా,వండర్లా హైదరాబాద్ పార్క్ టిక్కెట్లు, టిక్కెట్-ప్లస్-బఫే కాంబోలపై ప్రత్యేక తగ్గింపు ధరలను ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్లు14 జూన్ 2026 వరకు కేవలం ఆన్‌లైన్ బుకింగ్‌ల ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి.సందర్శకులు టిక్కెట్లపై 31% వరకు, టిక్కెట్-ప్లస్-బఫే ప్యాకేజీలపై 33% వరకు తగ్గింపును పొందవచ్చు.వారపు రోజులలో (వీక్‌డేస్) సందర్శనకు ధరలు ₹1,219 (పన్నులు అదనం) నుండి మరియు వారాంతపు (వీకెండ్) సందర్శనకు₹1,249 నుండి ప్రారంభమవుతాయి. ఈ వేడుకల్లో భాగంగా, 2016లో జన్మించిన పిల్లలకు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును చూపించడం ద్వారా ఉచిత ప్రవేశం కూడా లభిస్తుంది.గడిచిన పదేళ్లలో, వండర్లా హైదరాబాద్ శరవేగంగా మారుతున్న మార్కెట్ అంచనాలకు అనుగుణంగా నిరంతరం



విస్తరిస్తూ వచ్చింది.మొదట్లో 31 ఎకరాల్లో ఉన్న ఈ పార్క్, ఇప్పుడు 50 ఎకరాలకు పైగా విస్తీర్ణానికి చేరుకుంది. అలాగే ఇక్కడి రైడ్స్ సంఖ్యను కూడా 42 నుండి 51 ఆకర్షణీయమైన రైడ్స్‌కు పెంచింది.మిషన్ ఇంటర్‌స్టెల్లార్ హైపర్‌వర్స్ స్కై టిల్ట్',జి-ఫాల్' వంటి సరికొత్త రైడ్స్ చేరిక... వినూత్నత,సందర్శకుల అనుభవాన్ని మెరుగు పరచడంపై సంస్థకు ఉన్న నిరంతర ప్రతిబద్ధతను తెలియజేస్తుంది.నిరంతర ఆదరణ,అన్ని వర్గాల ప్రజల మద్దతుతోనే ఈ వృద్ధి సాధ్యమైంది.నేడు ఈ పార్క్ కుటుంబాలు,యువత, పాఠశాల విద్యార్థులు, కార్పొరేట్ గ్రూపులకు అత్యంత ఇష్టమైన వేదికగా నిలిచింది.ఏటా 2,600 పైగా పాఠశాలలకు చెందిన 3 లక్షల మంది విద్యార్థులకు, అలాగే 1,100కి పైగా కార్పొరేట్ ఈవెంట్లకు ఆతిథ్యం ఇస్తూ వండర్లా హైదరాబాద్ ఒక పూర్తి స్థాయి ఫుల్-డే డెస్టినేషన్'గా పేరుగాంచింది.ఇక్కడికి వచ్చే సందర్శకులు సగటున దాదాపు ఆరు గంటల పాటు పార్క్‌లోనే గడుపుతుండటం విశేషం.
కేవలం పరిమాణంలోనే కాకుండా, వండర్లా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక,సామాజిక జీవన విధానంలో ఒక భాగమైపోయింది. బతుకమ్మ, సంక్రాంతి మొదలుకొని రంజాన్, దసరా,క్రిస్మస్ వరకు,ఈ పార్క్ ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాలు,అనుభవాల ద్వారా హైదరాబాద్ పండుగల క్యాలెండర్‌ను ప్రతిబింబిస్తుంది.చాలా మంది సందర్శకులకు,ఇది జీవితంలోని వివిధ దశలలో జ్ఞాపకాలను సృష్టించే ఒక వేదికగా మారింది పాఠశాల విహారయాత్రలు (స్కూల్ ట్రిప్స్), కాలేజీ ఔటింగ్స్ మొదలుకొని కుటుంబ వేడుకలు, పండుగ సమూహాల వరకు ఇవన్నీ ఇక్కడ సాధ్యపడ్డాయి. ఈ అనుబంధం ఇక్కడి ఆహార వినియోగ అలవాట్లలో కూడా కనిపిస్తుంది,గత దశాబ్ద కాలంలో ఇక్కడ 750 టన్నులకు పైగా బిర్యానీ వడ్డించబడింది,ఇది వండర్లా హైదరాబాద్ అనుభవంలో అత్యంత గుర్తింపు పొందిన అంశాలలో ఒకటిగా నిలిచింది.అంది స్తూనే ఉంది, ఇక్కడి శ్రామిక శక్తిలో 80% కంటే ఎక్కువ మంది స్థానికులనే నియమించుకో వడం ద్వారా ఈ ప్రాంతంతో తనకున్న బలమైన బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటుంది.
గడిచిన దశాబ్ద కాలంలో వండర్లా హైదరాబాద్ ఎంతగానో విస్తరించడమే కాకుండా,మారుతున్న వినియోగదారు ల అంచనాలకు అనుగుణంగా తన నిర్వహణను, అనుభవాలను ఇటీ వల కాలంలో ఈ పార్క్ పర్యావరణ పరి భాగంగా, 100 శాతానికి పైగా నీటిని రీసైక్లింగ్ చేయడంలో విజయం స అలాగే, పార్క్ నిర్వహణ కోసం సౌరశక్తిని వినియోగిస్తూ, ప్రాంగణమంతటా పచ్చదనాన్ని విస్తరించింది. మరోవైపు,సందర్శకుల ప్రవర్తనలో కూడా మార్పు వచ్చింది.గతంలో కేవలం రైడ్స్‌కే ప్రాధాన్యత ఇచ్చిన ప్రజలు,ఇప్పుడు సరికొత్త అనుభూతుల కోసం చూస్తున్నారు.దీని వల్ల డిజిటల్ విధానంలో బుకింగ్‌లు చేసుకోవడం, బండిల్ ఆఫర్లు (కాంబో ప్యాకేజీలు), ఫాస్ట్ ట్రాక్ యాక్సెస్,సులువైన ప్లానింగ్‌లకు మొగ్గు చూపుతున్నారు. మారుతున్న మార్కెట్‌కు అనుగుణంగా మారిన ఈ విధానా లు,అలాగే వాటర్ రైడ్స్, కుటుంబ సమేతంగా ఆనందించే ఎంటర్‌టైన్‌మెంట్స్ పట్ల ప్రజల్లో ఉన్న నిరంతర ఆద రణే.. వండర్లా హైదరాబాద్‌ను బాధ్యతాయుత,భారీ స్థాయి వినోద వేదికగా నిలబెట్టాయి.
ఈ మైలురాయిపై ఎగ్జిక్యూటివ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె.చిట్టిలపిల్లి మాట్లాడుతూ... మాకున్న అత్యంత డైనమిక్ మార్కెట్లలో హైదరాబాద్ ఒకటి. ఇక్కడ వినియోగదారుల అంచనాలు చాలా వేగంగా మారుతుంటాయి.అలాగే సరికొత్త అనుభూతుల కోసం ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది.గత దశాబ్ద కాలంలో వండర్లా హైదరాబాద్ కేవలం ఒక వినోద ఉద్యానవనంగానే కాకుండా,నగర ప్రజలు పండుగలు వేడుక చేసుకునే, కలిసి సమయాన్ని గడిపే ఒక వేదికగా ఎదిగింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,మా సందర్శకులకు సరికొత్త అనుభవాలను అందించేందుకు నిరంతరం కొత్త రైడ్స్, ఆకర్షణలను ప్రవేశపెట్టడంపైనే మేం ప్రధానంగా దృష్టి సారిస్తాం అని అన్నారు.

# వానొచ్చింది... రైతన్నకు కన్నీళ్లు తెచ్చింది!

- అందోలులో అకాల వర్షాల బీభత్సం
- నీటిలో మునిగిన ధాన్యం కుప్పలు
- రోడ్డుపైనే రైతుల ఆవేదన

అందోలు, మే27, (ప్రజాజ్యోతి):
అందోలు ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాలు రైతన్నను దెబ్బతీశాయి. ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన సమయంలోనే భారీ వర్షం కురవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. ఎక్కడ చూసినా నీటిలో తడిసిన ధాన్యం కుప్పలు, వర్షంలోనే



తార్పాలిన్లు కప్పుతున్న రైతులు, రహదారులపై వరుసగా నిల్వ చేసిన గోనె సంచులు కనిపిస్తూ హృదయ విదారక దృశ్యాలు దర్శనమిస్తున్నాయి.
చౌటకూరు మండలం సరాఫ్ పల్లి, అందోలు మండలం అల్మాయిపేట, వట్పల్లి మండలం కేరూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడవకుండా కాపాడుకోవడానికి రైతులు రాత్రింబవళ్లు ధాన్యం వద్దే మకాం వేస్తున్నారు. కొందరు రైతులు మోకాళ్ల లోతు నీటిలో నిలబడి ధాన్యాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుండగా, మరికొందరు వర్షంలోనే తడిసిన గోనె సంచులను మార్చుతూ కనిపించారు.

**కొనుగోలు కేంద్రాలా... లేక కష్టాల నిలయాలా? :**

కొనుగోలు కేంద్రాల్లో సరైన షెడ్లు, ధాన్యం నిల్వ సదుపాయాలు లేకపోవడంతో రైతులు రహదారులపైనే ధాన్యాన్ని నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాత్కాలికంగా కప్పిన తార్పాలిన్లు గాలివానలకు ఎగిరిపోవడంతో ధాన్యం పూర్తిగా తడిసి పోయింది. కొన్ని చోట్ల తూకం వేసి నిల్వ ఉంచిన గోనె సంచులు తడిసిపోగా, మరికొన్నిచోట్ల ఆరబెట్టడానికి రోడ్లపై పోసిన ధాన్యం కుప్పల నుండి వర్షపు నీటి వరదకు కొట్టుకుపోవడం రైతుల గుండెల్ని ముక్కలు చేస్తోంది. కొనుగోలు సెంటర్ల వద్ద తడిసిన ధాన్యం కుప్పలను కాపాడుకునేందుకు బుధవారం ఉదయం నుంచి రైతులు పడుతున్న పాట్లు అందరినీ కలిచి వేస్తున్నాయి.

**పంట పండించాం... కానీ అమ్ముకునే పరిస్థితి లేదు :**

"అప్పులు చేసి పంట పండించాం. ఇప్పుడు వర్షం వల్ల మొత్తం నష్టం వస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలి" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు వర్ష హెచ్చరికలు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోలేదని రైతులు మండిపడుతున్నారు.
తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్
తడిసిన ధాన్యం నాణ్యత తగ్గే ప్రమాదం ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వెంటనే నష్టాన్ని అంచనా వేసి పరిహారం ప్రకటించాలని, కొనుగోలు కేంద్రాల్లో అదనపు తార్పాలిన్లు, గోదాములు ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం అందోలు ప్రాంతంలో





కనిపిస్తున్న దృశ్యాలు రైతన్న దుస్థితిని కళ్లకు కట్టినట్లుగా చూపిస్తున్నాయి.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

మొదటిపేజీ తరువాయి..

ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.
కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.
ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఓ౹ూఖ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

త్వరలో ఇందిరమ్మ ఇళ్ల

# పంపిణీ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని



లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967